VISALAANDHRA VIJAYAWADA Phone No 376

1 పైసలు ఒక అణా రిజిష్టర్డు నెం ▲ 193

ఇస్లామిక్ రిపబ్లిక్‌గా పాకిస్తాన్ అవతరణ

భారతదేశం తరపున శ్రీ నెహ్రూ శుభాకాంక్షలు

న్యూఢిల్లీ, మార్చి 22

పాకిస్తాన్ "ఇస్లామిక్ రిపబ్లిక్"గా అవతరించి బోతున్న సందర్భంలో భారతి ప్రజల తరపున, ప్రభుత్వం తరపున ప్రధాని నెహ్రూ పాక్ ప్రధాని మహమ్మదలీకి శుభాకాంక్షలను పంపించారు.

విశాలాంధ్ర

సంపుటి 4 ★ విజయవాడ: శుక్రవారం మార్చి 23; 1956 ★ సంచిక 362

బొంబాయి కమ్యూనిస్టు నాయకుని డిటెన్షన్

బొంబాయి, మార్చి 22

బొంబాయి కమ్యూనిస్టునాయకుడు, మిల్లు మజదూర్ యూనియన్ అధ్యక్షుడు అయిన శ్రీ బాబుగావు జగతప్ నిన్న అర్ధరాత్రివాస్తున్నడి బయటకు రాగా పోలీసులు అరెస్టుచేసి డిటెన్యూగా ప్రకటించారు. సంయుక్త మహారాష్ట్ర ఆందోళన సందర్భంలో ఈయనపై డిటెన్షన్ వారంటు జారీ చేయబడింది.

ఆత్మసంరక్షణకోసం ఆసియాదేశాల మధ్య సమిష్టి ఒడంబడిక

భారత రక్షణ సమస్యపై లోక్ సభలో ప్రసంగిస్తూ శ్రీమతి రేణూ చక్రవర్తి సూచన

***

పాకిస్తాన్‌కు అమెరికా చేస్తున్న సైనికసహాయం

పట్ల పలువురుసభ్యుల ఆందోళన

న్యూఢిల్లీ, మార్చి 21

నూతన సైనిక ఒడంబడికలద్వారా భారతదేశం చుట్టు ముట్ట బడుతున్నదని హెచ్చరిస్తూ, దురాక్రమణకుగాక ఆత్మరక్షణకోసం ఆసియాదేశాలు ఒక సమిష్టి ఒడంబడికను చేసుకొనేందుకు యత్నించాలని నేడు లోక్‌సభలో కమ్యూనిస్టు సభ్యురాలు శ్రీమతి రేణూ చక్రవర్తి సూచించారు.

రక్షణ మంత్రిత్వశాఖ పద్దుపై నేడు లోక్‌సభలో చర్చ జరిగినప్పుడు పాకిస్తాన్ అమెరికా నుండి సైనిక సహాయం హెచ్చుగా తీసుకొంటున్న పృష్ఠ్యా భారతదేశానికి ఏర్పడుతున్న ప్రమాదాన్ని గురించి సభ్యులంతా తీవ్రంగా ఆందోళనను వెలిబుచ్చారు.

చర్చ సందర్భంలో ప్రధాని నెహ్రూ కూడా జోక్యం కిల్పించుకొని ప్రసంగించారు. [ఆయన ప్రసంగాన్ని వేరే శీర్షికలో ఇస్తున్నాం-సం]

రక్షణశాఖపద్దుపై చర్చ శ్రీమతి రేణూచక్రవర్తి ప్రారంభించారు.

భారతదేశం తన ఆత్మ రక్షణ కోసం సోవియట్ యూనియన్‌తో సహా ఎక్కడెక్కడ అవకాశంవుందో ఆయుధాలను తెప్పించుకోవడం అవసరమని ఆమె సూచించారు. అయితే ఇతర దేశాలపై ఆయుధాలకోసం ఆధారపడవలసిన స్థితి క్రమక్రమంగా తగ్గించుకోనేందుకు యత్నించాలన్నారు. ఇందుకోసం మన దేశంలోనే అన్నిరకాల ఆయుధాలను తయారు చేసుకొనేందుకు కొన్ని పథకాలను తయారు చేసుకోవాలని ప్రభుత్వాన్ని కోరారు.

"ఏష్యానుండి ఆయుధాలు తెచ్చుకొందాం"

డాక్టర్ సత్యనారాయణ సిన్హా (కాంగ్రెసు - బీహార్) ప్రసంగిస్తూ యిలా అన్నారు:

రక్షణ ఏర్పాట్ల విషయంలో పాకిస్తాన్ కంటే భారతదేశమే మెరుగ్గా వుంది. అయితే అమెరికాసహాయంతో పాకిస్తాన్ త్వరితగతిని ఆయుధం కావడం మనకు ఆందోళన కలిగిస్తున్నది. అందువలన భారతప్రభుత్వం సోవియట్ యూనియన్‌తో సహా మనకు అవకాశంగల అన్ని దేశాలనుండి ఆయుధాలను తెప్పించుకోవడం అవసరం.

పెట్రోలును మనం పశ్చిమ రాజ్యాలనుండిగాక, ఇతరదేశాలనుండి తెప్పించుకోడానికి మన ప్రభుత్వం యత్నించాలి. శాంతికాలంలో వ్యవసాయపనులకోసం వుపయోగపడుతూ, యుద్ధప్రమాదంవచ్చినప్పుడు కొద్దిపాటి మరమ్మత్తులతో మరతుపాకులను జేర్చవేసేందుకు వీలుగా ట్రాక్టరు బండ్లను ఉత్పత్తిచేసే ఫ్యాక్టరీ మనం స్థాపించుకోవాలి.

అమెరికా నుండి త్వరలో రానున్న సైనికసామాగ్రిని డాక్టర్ సిన్హా తీవ్రంగా ఖండిస్తూ, భారత దేశానికి కామిన్‌ఫారం వలన ఎలాంటి భయం లేదని, తమకిష్టపడుతున్న ప్రమాదమంతా అమెరికా నుంచేనని ఉద్ఘాటించారు.

శ్రీ లక్ష్మణ సింగ్ చరక (కాంగ్రెసు - కాశ్మీర్) సైనికోద్యోగులు 45 సంవత్సరాల అనంతరం రిటైర్ అయినప్పుడు వారికి వేరే పని చూపించడం అవసరమని సూచించారు.

శ్రీ ఉమాచరణ పట్నాయక్ (స్వతంత్ర - ఒరిస్సా) భారతదేశం తన రక్షణ విషయంలో చూక్తిగా శ్రద్ధ తీసుకోవలసిన సమయం ఆసన్నమైనదన్నారు.

శ్రీ రాజారామ్‌శాస్త్రి (ప్ర.సో. యు. పి.) ప్రసంగిస్తూ, ఇటీవల కాన్పూర్‌లో జరిగిన జౌళి కార్మికుల సమ్మె సందర్భంలో "ఆకలితో అలమటిస్తున్న కార్మికుల బిడ్డలకు" సహాయం చేసిన పాపానికిగాను రక్షణశాఖలోని కార్మికులను పనులనుండి తొలగించడం జరిగిందని విమర్శించారు.

శ్రీ భగవత్ ఝా (కాంగ్రెసు-బీహార్) మాట్లాడుతూ, ఆస్ట్రేలియా కూటమిలనుండి, బాగ్దాద్ ఒడంబడికలవలన మనకు కలుగబోయే ప్రమాదాన్ని గురించి జాగ్రత్తవహించాలని ప్రభుత్వాన్ని హెచ్చరిక చేశారు.

ద్వితీయ పంచవర్ష ప్రణాళికను ప్రారంభించి ఆర్నెల్లరంగాలలో ఉపాసులను కల్పించాలనుకొంటున్న ఈ తుచ్ఛ సమయంలో రక్షణ మంత్రిత్వశాఖలో పనిచేస్తున్న అయిదువేల మందిని తొలగించడం అత్యంత శోచనీయమైన విషయమన్నారు.

ప్రాంతీయ సైన్యాలను విస్తరింపజేయాలని ఆయన కోరారు.

శ్రీ సాకూర్ దాస్ భార్గవా (కాంగ్రెసు - పంజాబు) ప్రసంగిస్తూ, పాకిస్తాన్‌కు అమెరికా సైనికసహాయం అందిస్తున్నదోరణినిగమనించితే భారత దేశానికిఅత్యంత ప్రమాదంకలిగేసూచన కనపడుతున్నదన్నారు. ఎలాంటి పరిస్థితి వచ్చినా సిద్ధంగా వుండటానికి దేశం అప్రమత్తం కావాలన్నారు.

శ్రీ రిషాంగ్ కిషింగ్ (సోషలిస్టు-మణిపూర్) సైన్యంలోకి హెచ్చుగా మారిజనుల నుండి, గిరిజనుల నుండి రిక్రూట్ చేసుకోవాలనిఅభ్యర్థించారు.

శ్రీ హెచ్. వి. కామత్ (ప్ర.సో-మధ్యప్రదేశ్) మాట్లాడుతూ, పాకిస్తాన్ తెచ్చుకొంటున్న "అమెరికా తుపాకులకు" భారతీయ ప్రజలు వీమాత్రం కంగారు పడటంలేదన్నారు. అయినప్పటికీ మనం దేనికైనా సన్నద్ధులమై వుండడమే యుక్తమన్నారు.

ఆజాద్ హింద్ ఫౌజులో పనిచేసిన వారికి న్యాయం కలుగజేయాలని కోరారు.

మరొక ముగ్గురు సభ్యులు ప్రసంగించిన తరువాత చర్చకు రక్షణశాఖా మంత్రి డాక్టర్ కట్జూ సమాధానం చెపుతూ, సైనికుల దేశభక్తిని ప్రశంసించారు.

ఆయుధాల ఉత్పత్తిని గురించి ప్రస్తావించి మామూలు ఆయుధాలకు సంబంధించినంతవరకూ మన ఆర్డినెన్స్ ఫ్యాక్టరీలు దాదాపు అకసరానికి తగిన చిన్నంగానే తయారుచేయ గలుగుతున్నాయన్నారు.

ఆర్డినెన్స్ ఫ్యాక్టరీలలో ఆయుధాల అవసరం అంతగా లేకపోవడం చేత కొన్ని సివియన్ వస్తువులను కూడా తయారు చేస్తున్నారన్నారు.

సైన్యంలోనుండి తొలగించబడిన వారికి వేరే పనులను చూపెట్టేందుకు ప్రయత్నం చేస్తామన్నారు. 45 సంవత్సరాలవయస్సులో రిటైర్ అయ్యే సైనికాధికారులకు 90 రూపాయలు స్థిరపెన్షను అదనంగా యివ్వబడుతున్నదన్నారు. ద్వితీయ పంచవర్ష ప్రణాళికను అమలుజరిపే సందర్భంలో వారిని ఉపయోగించేందుకు యత్నిస్తామన్నారు.

దేశ సంరక్షణకోసం భారత ప్రభుత్వం చేయగలిగినదంతా చేస్తున్నదని డాక్టర్ కట్జూ ముగించారు.

ఇండొనేషియా కొత్తమంత్రివర్గం

కమ్యూనిస్టుపార్టీ వైఖరి

జకార్తా, మార్చి 20

ఆలీశాస్త్రోఅమిజోజో సమర్పించిన మంత్రివర్గ సభ్యుల పేర్లను ఇండోనేషియా అధ్యక్షుడు సోకర్నో ఆమోదించారు. ఈ మంత్రివర్గంలో నేషనల్ పార్టీ, మాష్యూమీ, ముస్లిం పండితుల పార్టీలకు, మరొక ఐదు చిన్న పార్టీలకు స్థానం వుంది.

శాస్త్రోఅమిజోజో తయారుచేసిన సుసాయిదా కార్యక్రమాన్ని తాము అంగీకరిస్తామని, అయితే కొత్త మంత్రివర్గ స్వరూపం ఆ కార్యక్రమం అమలుజరుగుతుందనే నమ్మకం కలిగించడంలేదని, కమ్యూనిస్టుపార్టీ ఉపకార్యదర్శి యం. హెచ్. లక్ష్మణ్ అన్నారు. శాస్త్రోఅమిజోజోను కలుసుకున్న తర్వాత లక్ష్మణ్ ఈ ప్రకటనచేశారు.

జాతీయ శక్తులన్నింటినీ ఐక్యపర్చి ఏకీకృతంగా అన్ని ముఖ్యమైన పార్టీలతో మంత్రివర్గం నిర్మించాలనే సూచనను మాస్యూమీ నిరాకరించిందన్నారు.

కమ్యూనిస్టు పార్టీ ఈ మంత్రివర్గాన్ని బలపరుస్తుందా అని అడ్డగా "మంత్రివర్గం తన కార్యక్రమాన్ని ఎలా అమలు పరుస్తుందో మేము వేచి చూస్తాం" అని లక్ష్మణ్ జవాబు చెప్పారు.

కొత్త మంత్రివర్గ స్వరూపం ప్రజలకు ఆశాభంగం కలిగిస్తుందని, పదవుల కోసమే మంత్రులవుతున్నవారు అందులో వుండటం దానికి కారణమని ఆయన వ్యాఖ్యానించారు.

ముఖ్యమైన కేంద్రాలలో ఇన్‌కంటాక్స్ ఉద్యోగులకు నివాసగృహాలు నిర్మించే పథకం తయారుచేయబడిందని లోక్‌సభలో మంత్రి శ్రీ పాటిల్ చెప్పారు.

ఆంధ్ర కార్యాలయాలను హైద్రాబాద్ తరలించడం ఇప్పుడే సాధ్యపడదట

కాళీలు లేవని శాసనసభలో ముఖ్యమంత్రి శ్రీ గోపాలరెడ్డి వెల్లడి

(విశాలాంధ్ర విలేఖరి)

కర్నూలు, మార్చి 22

హైద్రాబాదులో కాళీలు లేనందున మద్రాసులోని ఆంధ్ర ప్రభుత్వ కార్యాలయాలను అక్కడికి తరలించడానికి వీలు కలగడం లేదని ఆంధ్ర ముఖ్యమంత్రి శ్రీ గోపాలరెడ్డి గారు నేడు శాసనసభ ప్రశ్నోత్తరాల సమయంలో వెలియజేశారు.

కమ్యూనిస్టు సభ్యుడు శ్రీ వెల్లంకి విశ్వేశ్వరరావుగారు రడిగిన ప్రశ్నకు ముఖ్యమంత్రి బదులు చెబుతూ మద్రాసులోని మన కార్యాలయాలను హైద్రాబాదుకో లేక ఆంధ్ర ప్రాంతాలకో తరలించే విషయాన్ని ప్రభుత్వం తీవ్రంగా యోచిస్తోందన్నారు.

ఆ తరువాత అనుబంధ ప్రశ్నలకు జవాబు యిస్తూ రెవెన్యూబోర్డు ఆఫీసును తరలించుదామంటేనే హైద్రాబాదులో కాళీ భవనాలు కనపడడం లేదని అందుచేత విజయవాడ, గుంటూరు కర్నూలు మొదలైన నగరాలలో చిన్నచిన్న కార్యాలయాలన్నీ సర్దడానికి చూస్తున్నామని అన్నారు. కార్యాలయాలను తరలించిన ఉద్యోగులకు ఇళ్ళు లభ్యం అవడం కష్టమన్నారు.

శ్రీ అయ్యదేవర కాళేశ్వరరావు: ప్రభుత్వ కార్యాలయాలను ఈవిధంగా తిలోకిచోటా వెదజల్లితే చాలా యిబ్బంది. అంగుచేత హైద్రాబాదులోనే అన్నీ సెలక్టొల్వాలి.

ముఖ్యమంత్రి: అది సాధ్యమవుతుందని చెప్పలేను. అవకాశం ఉందేమో దర్యాప్తు చేస్తున్నాము.

శ్రీ ఎన్. సి. శేషాద్రి: ఆంధ్ర కార్యాలయాలు మద్రాసులోనే మరికొంతకాలంపాటు ఉండిపోతాయని మీరు ఇటీవల అన్నట్లు విన్నాము. మన కార్యాలయాలను ఆక్కడనుండి శీఘ్రంగా తరలిస్తామని మీమీ యిస్తారా?

ముఖ్యమంత్రి: అట్టి మాట మీ నియివ్వగలం.

శ్రీ పిల్లలమర్రి: కార్యాలయాల తరలింపు జూన్ సెలలోపుగానే జరిగితే ఉద్యోగుల పిల్లల చదువులకు యిబ్బంది ఉండదు. ఆ విధంగా చేస్తారా?

ముఖ్యమంత్రి: సాధ్యమైనంత త్వరలో, సాధ్యమైనన్ని కార్యాలయాలను మద్రాసునుండి తరలించడానికి దూస్తాము.

గుంటుపల్లి పంపింగ్ స్కీము

కృష్ణాజిల్లా గుంటుపల్లి పంపింగ్ స్కీము క్రింది ఆయకట్టును ప్రభుత్వం స్వాధీనపరచుకోవలసిందిగా ఆ ప్రాజెక్టు పంచాయితీ దారుల జనరల్ బాడీ సమావేశం చేసిన తీర్మానం తనకు అందినదనీ, దాని లాభనష్టాలగురించి జాగ్రత్తగా ఆలోచిస్తున్నామనీ శ్రీ వెల్లంకి విశ్వేశ్వరరావుగారడిగిన ప్రశ్నకు ముఖ్యమంత్రి జవాబు యిచ్చారు.

శ్రీ విశ్వేశ్వరరావు: అప్పులు సొప్పులు లేవని, అన్నీ తీర్చనేశామని వారు సెలవిచ్చారండోయ్ తెల్సారు కదా?

ఉపముఖ్యమంత్రి: అప్పులులేవని వెంటనే రూఢిపర్చే వారందరోజుల్లో ఆయకట్టును స్వాధీనం చేసుకుంటాం.

అడవులలో పుల్లలు తెచ్చుకొనే అవకాశం

అడవినిప్రాంతాలలో పశువులను మేపుకోడానికి సౌకర్యాలయిచ్చారు. వ్యక్తిగత ఉపయోగానికి పుల్లలను తెచ్చుకోనేందుకు పర్మిట్లు యిస్తున్నారా అని శ్రీ మల్లిఖార్జునరావు రాజేశ్వరరావుగారడిగిన ప్రశ్నకు ముఖ్యమంత్రి జవాబు చెబుతూ, రిసుము చెల్లించి గేదెలను, ఆవులు, గొర్రెలను మేపుకోనడానికి అవకాశం యివ్వబడిందని అన్నారు. రిజర్వ్ ఫారెస్టులను కూపులుగానివడదీసి తగ్గింపురేట్లకు అమ్మకాలసిందిగా ఏర్పాటు చేశామన్నారు.

జమీందారీ ప్రాంతాలలో, ప్రభుత్వం స్వాధీనం చేసుకొనేకాలమువు పుల్లరి ఉన్నచోట్ల ఇప్పుడుకూడా వసూలు చేస్తున్నారనీ, లేనిచోట్ల లేదనీ అన్నారు.

బాగ్దాద్ కూటమిలో కాశ్మీర్ సమస్య

పాకిస్తాన్ లేవనెత్తుతుందట

కరాచీ, మార్చి 21

కాశ్మీర్ సమస్యవై ఇండియాతో తేనకుగల తేగాదాను పాకిస్తాన్ మే లో టెహరాన్‌లో జరిగే బాగ్దాద్‌కూటమి సమావేశంలో చర్చకు పెడుతుందని, ఇక్కడొక అధికార ప్రతినిధి అన్నారు.

అయితే ఆసమస్యను 'మీరూపంలో' లేవనెత్తాలా? ఇంకా నిర్ణయించుకోలేదన్నారు.

ఈ కూటమి సమావేశానికి పాక్ ప్రతినిధిత్వం నాయకుడుగా ప్రధాని మహమ్మదలీ వెడతారు. ఆయనతో కూడా విదేశాంగమంత్రి హుసేనుల్ హక్ చాదరీ వెళ్లుతారు.

భద్రతనిస్తాన్ సమస్యను కూడా బాగ్దాద్ కూటమిలో పాకిస్తాన్ లేవనెత్తివచ్చు నంటున్నారు.

నిరాయుధీకరణపై బ్రిటన్ - ఫ్రాన్సుల పథకం

మూడుదశలలో అమలుజరగాలనిసూచన

లండన్, మార్చి 21

ఇక్కడ జరుగుతున్న నిరాయుధీకరణ ఉపసంఘ సమావేశానికి బ్రిటన్ ఫ్రాన్సులు కలిసి సమర్పించిన పథకంలో వివరాలు ఇలా వున్నాయి:

1. దురాక్రమణకు వ్యతిరేకంగా తప్ప అణ్వాస్త్రాలను ఏదేశమూ ఉపయోగించరాదు.

2. ఐదు అగ్రరాజ్యాలూ తమ ఆయుధాలను, సైనికులను, సైనిక వ్యయాన్ని ఇప్పటి స్థాయికి మించిపోనివ్వకూడదు.

3. విమానాలనుంచి పర్యవేక్షణకు ఐసెన్‌హోవర్ సూచించిన పథకాన్ని, వీలుకి కేంద్రాలలో పర్యవేక్షణ సిబ్బందిని వుంచాలనే బుల్గానిన్ పథకాన్ని ఆధారం చేసుకుని ఒక "మైల్డ్" పథకాన్ని ఆమలు జరపాలి.

4. అగ్రరాజ్యాలుకాక మిగతా రాజ్యాల సేనలకు పరిమితిని నిర్ణయించడానికి ప్రపంచ నిరాయుధీకరణ సమావేశాన్ని జరపాలి.

5. అగ్రరాజ్యాలు తమ సాంప్రదాయక ఆయుధాలను తగ్గించుకోవాలి.

6. వీటన్నింటినీ పర్యవేక్షించడానికి 15 రాజ్యాలతో ఒక కమిటీ వుంటుంది. ప్రపంచశాంతికి ప్రమాదం ఏర్పడిందని భావించిన వెంటనే ఈ కమిటీ నిరాయుధీకరణను ఆపివేయవచ్చు. దీనిపై ఐ. రా. స. భద్రతా సమితికికూడా అధికారం వుండదు. నిరాయుధీకరణ ఒప్పందంపై సంతకం చేసే రాజ్యాలన్నీ కలిసి ఈ కమిటీని ఎన్నుకుంటాయి. ఇందులో ఐదు అగ్రరాజ్యాలు, మరొక 10 రాజ్యాలు వుంటాయి.

పైన చేర్చిన్నవంతా మొదటి దశ. రెండవదశలలో అణ్వాస్త్ర పరీక్షలు పరిమితం చేయబడతాయి. ఐదు అగ్రరాజ్యాలూ తమ సేనలలో, సాంప్రదాయక ఆయుధాలలో తగ్గించాలని అనుకున్న మేరలో మొదటికి 50 వంతులు తగ్గించుకుంటాయి. మిగతా దేశాలు కూడా ఇంతే తగ్గింపుప్రారంభిస్తాయి. అపుడు సైనిక కార్యాలకు అణు సంబంధమైన ముడిపదార్థాలు ఉత్పత్తి చేయడం మానివేయాలి.

మూడవ దశలో అణ్వాస్త్ర పరీక్షలన్నీ నిషేధించబడతాయి. ఆతర్వాత అణ్వాస్త్రాల ఉత్పత్తి కూడా నిషేధించబడుతుంది.

ఐదు అగ్రరాజ్యాల ఆయుధాలలో, సేనలలో మరొక 25 శాతం తగ్గిస్తాయి, ఏకార్యాన్నైనా అణ్వాస్త్రాలు ఉపయోగాన్ని పూర్తిగా నిషేధిస్తాయి.

అపుడు మిగతా దేశాలు తమ సాంప్రదాయక ఆయుధాలు, సేనలలో మిగతాశాతం తగ్గించడం ప్రారంభిస్తాయి. ఈ చర్యలన్నీ తీసుకున్న తర్వాత, అగ్రరాజ్య పంచకం తమ సేనలలో మిగతా 25 శాతం తగ్గిస్తాయి.

ఒక దశకు మరొక దశకు మధ్య వ్యవధి వుంటుంది. అప్పుడు ప్రపంచ పరిస్థితినిబట్టి తర్వాత దశ కార్యక్రమాన్ని కొనసాగించవచ్చునా లేదా అనే విషయాన్ని అగ్రరాజ్యాలు నిర్ణయించవచ్చు.

ఈ పథకాన్ని గూర్చి సోవియట్ ప్రతినిధి ఆండ్రీ గ్రోమీకో నేడు బ్రిటిష్, ఫ్రెంచి ప్రతినిధులను వివరాలడిగినట్లు తెలుస్తున్నది. పథకాన్ని మాస్కోకు పంపించాని కూడా చెప్పారట.

ఆస్ట్రేలియాకు ఇండియా నిరసన

కాంబెర్రా, మార్చి 22

కొచ్చి ఆస్ట్రేలియా సందర్శనమి సమావేశంలో కాశ్మీర్ సమస్య ప్రస్తావించబడినందుకు భారత ప్రభుత్వం ఆస్ట్రేలియాను నిరసన తెలిపింది.

ఆస్ట్రేలియా పార్లమెంటులో విదేశాంమంత్రి కేసీ నేడీ విషయం వెల్లడించారు. ఈ సమయంలో రాష్ట్రాల పునర్నిర్మాణ బిల్లులోని అంశాలను గురించికూడా ఎత్తిచూపినట్లు తెలుస్తోంది.

ఈ సమావేశంలో రాష్ట్రాల పునర్నిర్మాణ బిల్లులోని అంశాలను గురించికూడా ఎత్తిచూపినట్లు తెలుస్తోంది.

ఈ సమావేశంలో రాష్ట్రాల పునర్నిర్మాణ బిల్లులోని అంశాలను గురించికూడా ఎత్తిచూపినట్లు తెలుస్తోంది.

సాంకేతిక, పారిశ్రామిక అభివృద్ధి దేశరక్షణకు జీపగర్ర

రక్షణశాఖ పద్దుపై లోక్‌సభ చర్చ సందర్భంలో ప్రధాని నెహ్రూ ప్రసంగం

న్యూఢిల్లీ, మార్చి 21

సాంకేతికంగా బ్రహ్మాండమైన అభివృద్ధి కలిగిన నేటి పరిస్థితుల్లో పారిశ్రామికంగా, సాంకేతికంగా అభివృద్ధి సాధించినవాడే ఏ దేశానికయినా నిజమైన రక్షణ సాధ్యమనీ, అలా కాకుండా ఇతరదేశాలపై తన రక్షణకు ఆధారపడే దేశం నిజంగా పరాధీనదేశమే అవుతుందనీ ప్రధాని నెహ్రూ నేడు లోక్‌సభలో, రక్షణపద్దుపై చర్చలో జోక్యం కలిగించుకుని ప్రసంగిస్తూ అన్నారు.

రక్షణ సమస్యను గురించిన కొన్ని సూత్రాలనూ, ముఖ్యంగా భారతదేశం ఎదుర్కోవలసి వచ్చిన కొన్ని సమస్యలనూ, సభవారి దృష్టికి తేవడానికే తానీ చర్చలో పాల్గొనడం కలిగించుకుంటున్నానని నెహ్రూ అన్నారు.

ఇటీవల సరిహద్దు ఘటనలను గురించి సభ్యుల ఆందోళననూ, మన పొరుగురాజ్యం మన దేశంపై దాడి చేస్తుందేమో అనే భయాన్నీ తాను గుర్తించినా వున్నారు.

"సరిహద్దు ఘటనల సంఖ్య-అంతకన్నా ముఖ్యంగా ఒకపెద్ద దేశం మన పొరుగు రాజ్యానికి సైనిక, ఆయుధసహాయాన్ని అందజేస్తున్న విషయమూ ఇటువంటి భయానికి అవకాశం ఇచ్చాయన్న విషయంలో సందేహం లేదు"న్నారు.

"ఈ పిన్నంగా ఒక పెద్దరాజ్యం పొరుగు దేశానికి అందజేస్తున్న సైనిక సహాయం ప్రభావం భారతదేశపు రక్షణ స్థితిపై పెద్దగా పడుతున్నదనే విషయం ముమ్మాటికీ నిజం" అని అన్నారు.

రక్షణశాఖ, యుద్ధ పరికరాలలో కలిగినంత సాంకేతిక అభివృద్ధి మరే రంగంలోనూ లేదనీ, అణ్వాయుధాల విషయంలో అది పరాకాష్ట నందుకున్నదనీ, కాబట్టిదాన్ని అణ్వాయుధాలున్న రెండుదేశాలు మినహాయిస్తే నేడు ప్రపంచంలో ఏ దేశానికీ తగిన రక్షణ లేదనీ నెహ్రూ అన్నారు.

భారతదేశ రక్షణశక్తి

"ఇటువంటి పరిస్థితుల్లో ఈ దేశపు రక్షణశక్తి చాలినంతగా ఉన్నదీ లేనిదీ ఎలా నిర్ణయించగలం. ఆణ్వాయుధాలుగల దేశం వచ్చి భారతదేశంపై దాడి చేయదలచుకొంటే, సైనిక దృష్టితో మాత్రమే ఆలోచిస్తే నుపటి రక్షణ ఏమీ లేకనేది స్పష్టం. ఇతర విధాల అణుబాంబు ప్రమాదాన్ని కూడా ఎదుర్కోగల శక్తి మనకు ఉండవచ్చు. ఎందువల్లనంటే జవసత్వాలూ, ఐక్యతా ఉండి, ఏమైనా సరే లొంగిపోకూడదనే దీక్షతో ఉండే ప్రజల్ని ఎవ్వరూ ఓడించలేరు."

అణుబాంబులకు తగిన జవాబు ఇతరులూ పొట్లో ఉన్నదనీ, చివరకు తేలేసరికి లెక్కలోకి వచ్చేవి సైనికులూ ఆయుధాలూ కాక, ప్రజల ఆత్మశక్తే, ఐకమత్యమూ, జీవించి తీరాలనే వారికీక్షతలే అని నెహ్రూ అన్నారు.

(తెరువాయి నాలుగో పేజీలో)

దీవిత భీమా ప్రీమియంలేట్లపై అన్యథా భావిలో మార్పుచేసే ఉద్దేశ్యం ప్రభుత్వానికి లేదని ఆర్థిక మంత్రి శ్రీ దేశముఖ్ లోక్‌సభ ప్రశ్నోత్తరాల సమయంలో చెప్పారు.

విశాలాంధ్ర నామధేయం

"ఆంధ్రప్రదేశ్"అని వుంటేబాగుంటుందని ఆంధ్ర శాసనసభలోని వివిధ పార్టీల నాయకుల సమావేశ ఏకగ్రీవ సూచన

(విశాలాంధ్ర విలేఖరి)

కర్నూలు, మార్చి 22

త్వరలోనే అవతరించబోతున్న విశాలాంధ్రకు "ఆంధ్ర ప్రదేశ్" అని నామకరణంచేస్తే బాగుంటుందని ఆంధ్ర శాసనసభలోని వివిధ పార్టీల నాయకులు నిన్న ఇక్కడ సమావేశమై ఏకగ్రీవంగా సూచించారు.

ఆంధ్ర-తెలంగాణాల విలీనం ఫలితంగా ఏర్పడుతున్న విశాలాంధ్ర నామధేయం ఎలావుంటే బాగుంటుందనే విషయాన్ని చర్చించేందుకు నిన్న ఆంధ్ర శాసనసభలోని వివిధపార్టీల నాయకులు సమావేశమై చర్చించారు.

ఈ సమావేశాన్ని ముఖ్యమంత్రి, కాంగ్రెసు ఐక్యపార్టీ నాయకుడు అయిన శ్రీ బెజవాడ గోపాలరెడ్డి గారు ఏర్పాటుచేశారు.

సమావేశానికి ఉప ముఖ్యమంత్రి శ్రీ నీలం సంజీవరెడ్డి, ప్రతిపక్ష నాయకుడు శ్రీ సుందరయ్య తదితర ముఖ్యులు హాజరై చర్చలలో పాల్గొన్నారు.

సమావేశమైన నాయకులంతా విశాలాంధ్ర నామధేయం "ఆంధ్ర ప్రదేశ్" అని వుంటే బాగుంటుందని ఏకగ్రీవంగా అభిప్రాయపడినట్లు తెలుస్తోంది.

ఈ సమావేశంలో రాష్ట్రాల పునర్నిర్మాణ బిల్లులోని అంశాలను గురించికూడా ఎత్తిచూపినట్లు తెలుస్తోంది.

1956 మార్చి 23 శుక్రవారం
మన్మథనామ సంవత్సర
ఫాల్గుణ శుద్ధ
ద్వాదశి రా. 11-18
ఆశ్లేష సా. 4-41

విశాలాంధ్ర

శుక్రవారం 23-3-56

ఎగువ శాసనసభ అవసరమా?

హైద్రాబాద్ ప్రదేశ్ కాంగ్రెస్ అధ్యక్షులు శ్రీ జె.వి. నరసింగరావుగారు పత్రికా విలేఖరులతో మాట్లాడుతూ, విశాలాంధ్ర రాష్ట్రానికి ఎగువ శాసనసభ వుండాలని తాము కోరినట్లు చెప్పకున్నారు. "ఇండియాలో మూడవ పెద్దరాష్ట్రంగా వుండబోయే ఆంధ్ర - తెలంగాణాకు ఎగువ శాసనసభ అవసరమని" వారంటున్నారు.

ఐతే నరసింగరావు గారు ఎగువ శాసనసభ అవసరమేమిటో సకారణంగా నిరూపించలేదు. బెంగాల్, పంజాబు, మైసూరు, మద్రాసులలో యిది వరకున్న ఎగువ శాసనసభలు కొనసాగుతున్నాయనీ, కొత్తగా ఏర్పడే మధ్యప్రదేశ్‌లో కూడ ఏర్పాటుచేస్తున్నారనీ, అందుచేత ఆంధ్ర-తెలంగాణా రాష్ట్రానికి కూడా కావాలనిమాత్రమే వారు వాదించుతున్నారు. అంతే గాని. ప్రత్యేకంగా ఎగువశాసనసభ ఆవశ్యకతను గురించిగాని, రాష్ట్ర ప్రజానీకానికి దానివల్ల కలుగబోయే ప్రయోజనాన్ని గురించి గాని నరసింగరావుగారు తేటతెల్లం చేయలేదు.

రాబోవు విశాలాంధ్ర అసెంబ్లీలో రాష్ట్రాల పునర్నిర్మాణ బిల్లుప్రకారం 301 మంది సభ్యులుంటారు. తెలుగు దేశం అన్నిప్రాంతాలనుండి జనాభా నిష్పత్తిపై వయోజన ఓటర్లందరిచే ఎన్నుకోబడిన, ప్రజాప్రాతినిధ్యంగల అసెంబ్లీ వుండగా అదనంగా ఎగువ శాసనసభ ఆవశ్యకత ఏముంది?

బ్రిటిషువాళ్ళ హయాంలో జమీందార్లు, భూస్వాములు లాంటి ప్రత్యేక వర్గాల ప్రయోజనాలను రక్షించటానికి ఎగువ శాసనసభలను కొన్ని రాష్ట్రాలలో ఏర్పరచారు. అలాంటి దృష్టి లేకపోయినా అసెంబ్లీల కార్యకలాపాలపై అజమాయిషీకి శిష్టులసభ అవసరమంటూ భారత రాజ్యాంగంలో కొన్ని రాష్ట్రాలకు ఎగువ సభలు ఏర్పాటుచేయడం జరిగింది. వాస్తవానికి, రాష్ట్రాలలో ఎగువ సభలవల్ల కాలయాపన, అదనపు ఖర్చు మినహా ప్రజానీకానికి జరిగిన మేలు శూన్యం. పోస్టల్ ఓటింగులాంటి పద్ధతులు వుండుటవల్ల ఉపాధ్యాయులు, వుద్యోగులు, మొదలగువారిపై అధికార పక్షంవారు ఒత్తిడి తేవడం, నిరంకుశంగా ప్రవర్తించడం కూడ జరుగుతోంది. ప్రజాస్వామ్యానికి విరుద్ధమైన చర్యలకు ఆస్కారమిస్తోంది.

మన రాష్ట్రంలో కూడ ఎగువసభ కావాలంటే రాష్ట్ర అసెంబ్లీ సభ్యత్వంలో నాలుగవ వంతు అనగా సుమారు 75 మంది సభ్యులతో ఎగువ శాసనసభను ఏర్పాటు చేయాలిసి వుంటుంది. అసలే లోటు బడ్జెట్‌తో బాధపడే మన రాష్ట్రానికి అదనపు ఖర్చు పెరుగుతుంది. అనవసర జాగు మినహా మరే ప్రయోజనం లేని ఎగువ శాసనసభకోసం అదనపు ఖర్చు చేయడం ప్రజాధనాన్ని దుర్వినియోగంచేయడమే అనడంలో సందేహం లేదు.

అందుచేత హైద్రాబాద్ కాంగ్రెసు అధ్యక్షులు సూచించిన ఎగువ శాసనసభ విశాలాంధ్రకు అవసరంలేదు. అది పరిపాలనా సౌలభ్యానికి ఏమాత్రం తోడ్పడకపోవు టేగాక అనవసర కాలయాపనకు, వృథాఖర్చుకుఅస్కారమిస్తుంది. కాబట్టి ప్రజాస్వామ్య వాదులంతా దీనిపై సూచనను వ్యతిరేకించుతారని ఆశించుతున్నాం.

ప్రపంచ కమ్యూనిస్టుపార్టీలకు సోవియట్ పార్టీ మహాసభ బోధించిన గుణపాఠాలు

వ్యక్తి నాయకత్వంస్థానే సమిష్టి నాయకత్వం నెలకొల్పవలసిన ఆవశ్యకత

ప్రపంచ కమ్యూనిస్టుపార్టీ కార్యదర్శి జాక్వెస్ ధోర్ల్లో వివరణ

సోవియట్ కమ్యూనిస్టుపార్టీ మహాసభ గుణపాఠాలను వివరిస్తూ ప్రపంచ కమ్యూనిస్టుపార్టీ కార్యదర్శి జాక్వెస్ ధోర్ల్లో, ఫ్రాన్సులో ఒక పార్టీ సమావేశంలో చేసిన ప్రసంగాన్ని దిగువ ఇస్తున్నాం. సోవియట్ పార్టీ మహాసభకు ప్రపంచ కమ్యూనిస్టుపార్టీ తరపున సోవార్డ ప్రతినిధిగా హాజరైన వారిలో మూడో ఒకరు.— (సం)

సోవియట్ కమ్యూనిస్టుపార్టీ అనుసరిస్తున్న సరియైన రాజకీయవిధానం, నిరంతర కృషి ఫలితంగానే, సోవియట్ ప్రజలు అఖండమైన విజయాలు సాధించారు.

స్టాలిన్ మరణించిన వెంటనే, సోవియట్ యూనియన్‌లో అంతా కలహాలు ఏర్పడతాయని, పార్టీ విధానాలలో తడబాటు ప్రవేశిస్తుందని, సోవియట్ శత్రువులు ఆశించారు. కాని వారి ఆశలన్నీ భగ్నమైనాయి.

సామ్రాజ్యవాదుల వీజంలాంటి బెరియాను సత్వరమే పసిగట్టి, చర్యలు తీసుకున్నారు. సోవియట్ పార్టీ యావత్తూ పార్టీ కేంద్రకమిటీ తీసుకున్న చర్యలను ఏకగ్రీవంగా బలపరిచింది.

పార్టీ ఐక్యతను దృఢతరం చేసి, పార్టీ సంస్థల కార్యాచరణను పునరుజ్జీవింప చేయాలంచే, పార్టీ జీవితానికి సంబంధించిన లెనినిస్టు సూత్రాలను పునఃప్రతిష్ఠాపనపలసిన అవసరం ఏర్పడ్డది. ఈ సూత్రాలను లోగడ తరచు ఉల్లంఘించడం జరిగింది.

లెనినిస్టు సూత్రమైన సమిష్టి నాయకత్వ సూత్రాన్ని వీలైనంత హెచ్చుగా పునఃస్థాపించవలసిన అవసరం కలిగింది. ఈ సూత్రాన్ని పార్టీ కేంద్రకమిటీ స్వయంగా ఆచరణలోపెట్టి పార్టీ కంతటికీ మార్గదర్శకమైంది.

గత కొలది సంవత్సరాలలో, కేంద్రకమిటీ, పొలిట్‌బ్యూరో సమిష్టి నాయకుడుగా, చాల ప్రధానమైన పాత్ర నిర్వహించింది. కేంద్రకమిటీ అధ్యక్షవర్గం, చక్కని సమిష్టి సంస్థగా వ్యవహరిస్తున్నది.

చరిత్రలో వ్యక్తులపాత్ర

చరిత్రలో వ్యక్తులు నిర్వహించే పాత్రను గురించిన మార్క్సిస్టు లెనినిస్టు సూత్రాన్ని విశదీకరించడానికి అవసరమైన చర్యలను సోవియట్ పార్టీ కేంద్రకమిటీ తీసుకున్నది. మార్క్సిస్టు, లెనినిస్టు సిద్ధాంతానికి విరుద్ధమైన వ్యక్తిపూజ ధోరణిని కేంద్రకమిటీ ఖండించింది. ఈ వ్యక్తిపూజ ధోరణి, పార్టీ యొక్క సామాన్య ప్రజలయొక్క పాత్రను, వారి సృజనాత్మక కార్యాచరణను తక్కువ అంచనావేసే పద్ధతికి త్రోవ తీసింది.

పార్టీ సమిష్టి నాయకత్వ సూత్రాన్ని బలహీనపరచే, వ్యక్తిపూజాధోరణి ఫలితంగా, పార్టీ కార్యక్రమం కుంటుపడసాగింది.

ఈవిషయమై కామ్రేడ్ మికోయన్ ఇలా అన్నారు:

"ఈ పాత సూత్రాన్నే మనం తిరిగి మళ్ళీ చెప్పవలసి వస్తున్నది. ఎందువల్లనంటే రహస్యం 20 సంవత్సరాలుగా మనకు నిజానికి సమిష్టి నాయకత్వంలోపించింది. మార్క్సిస్టులెనినిస్టు కొనసాగింది. స్టాలిన్ ఖండించిన వ్యక్తిపూజాధోరణి ఫలితంగానే, పొలిట్‌బ్యూరో సమావేశాలు సాధారణంగా జరగలేదు. సమిష్టి నాయకత్వ సూత్రాన్ని ప్రతిచోటా ఆచరణలోపెట్టటానికి సోవియట్ పార్టీ కేంద్రకమిటీ ఎంత తీవ్రంగా పోరాడుతున్నదో, ఈ ప్రకటనల ద్వారా స్పష్టమవుతున్నది. మార్క్సిస్టు లెనినిస్టు సిద్ధాంత సహాయంతో, చరిత్రను నిర్మించవలసిన ప్రజలు, తమకు అత్యవసరమైన పాత్రను నిర్వహించేటట్లు చేయటానికై, కేంద్రకమిటీ ఎంతటికృషి చేస్తున్నదో బోధపడుతుంది.

సోవియట్ యూనియన్‌కు, కమ్యూనిజానికి శత్రువులైనవారు అప్పుడే దుష్ప్రచారాన్ని ప్రారంభించారు. సోవియట్ యూనియన్ చరిత్రలోనుండి అంతర్జాతీయ కార్మికవర్గ చరిత్రలోనుండి స్టాలిన్ పేరును తుడిచివేశారని, ఆయనను పూర్తిగా మరచిపోయారని, వీరు ప్రచారం చేస్తున్నారు.

ఇంతకంటె అసత్యం వేరొకటిలేదు. వాస్తవమేమంటే స్టాలిన్ హయాంలో ఒక నిర్దిష్ట దశలో సమిష్టి నాయకత్వ సూత్రంఖచ్చితంగా ఆచరించబడలేదు. ఆ పరిస్థితులలో కొన్ని పొరపాట్లు జరిగాయని నొక్కి చెప్పవలసిన అవసరం ఉన్నది. కాని కమ్యూనిజానికి, సోవియట్ యూనియన్‌కు శత్రువులైనవారు ట్రాట్స్కీవంటి ద్రోహుల విషయంలో సైతం పునరాలోచన జరగవలెనని కోరుతున్నారు. పార్టీలో గందరగోళాన్ని కలతలను కిలిగించటానికే వారు ఇట్టి దుష్ప్రచారాన్ని సాగిస్తున్నారు.

పార్టీ శత్రువులకు వ్యతిరేకంగా పరిపిన పోరాటాల ఫలితంగా, పార్టీ ఐక్యత వృద్ధిచెందిందని కామ్రేడ్ కృశ్చేవ్ తన నివేదికలో స్పష్టం చేశారు.

ఆయన ఇలా అన్నారు.

"అనేక సంవత్సరాలుగా, దశాబ్దాలుగా, అనేకమంది శత్రువులతో జరిపిన పోరాటాల ఫలితంగా పార్టీ ఐక్యత నిర్మించబడ్డది. ట్రాట్స్కీవాదులు, బుఖారిన్ అనుచరులు, బూర్జువా జాతీయవాదులు, ప్రజలకు ప్రమాదకరమైన తదితర శత్రువులు, పెట్టుబడిదారీ విధానాన్ని పునరుద్ధరించాలనేవారు - వీరందరూ పార్టీయొక్క లెనినిస్టు ఐక్యతను లోపలనుండి ధ్వంసంచేయాలని యత్నించారు. కాని వారందరికీ శృంగభంగం జరిగింది."

స్టాలిన్ కృషి

1917 అక్టోబరు విప్లవ విజయాలను పరిరక్షించే సందర్భంలో, పార్టీయొక్క, ప్రభుత్వంయొక్క నాయకత్వంలో స్టాలిన్ నిర్వహించిన ప్రముఖ పాత్రను ఎవ్వరూ మరచిపోలేరు.

సోవియట్‌లో సోషలిజాన్ని నిర్మించటంలోను, హిట్లర్ సేనలను ఓడించటంలోను, స్టాలిన్ నిర్వహించిన పాత్రను ఎవ్వరూ విస్మరించలేరు.

కమ్యూనిస్టుపార్టీలను ఏర్పరచి, అభివృద్ధిచేయటంలో స్టాలిన్ నిర్వహించిన పాత్రనుకూడా ఎవరూ విస్మరించజాలరు.

ట్రోత్స్కీ సాధించిన విజయాలు చరిత్రలో ఒక భాగమైనాయి. అంతర్జాతీయ కార్మికోద్యమంయొక్క వారసత్వంలో ఒక భాగం అయిపోయినవి.

ఇవీ వాస్తవకం. ఇంతమాత్రాన వ్యక్తిపూజ ధోరణిని ఖండించవలసిన అవసరాన్ని మనం తక్కువ అంచనా వేయరాదు. అన్నిచోట్ల సమిష్టి నాయకత్వాన్ని అభివృద్ధి చేయటానికి అవసరమైన చర్యలు తీసుకునే విషయంలో కూడా ఎట్టి అశ్రద్ధ పనికిరాదు.

అంతేకాదు, స్టాలిన్ నిర్వచించిన కొన్ని సూత్రాలను విమర్శించటం కూడాఅవసరంకావచ్చు. మార్క్సిస్టు, లెనినిస్టు సిద్ధాంతానికి తప్పుడు వ్యాఖ్యానాలు చేయబడవచ్చు అనే సహజమైన ఆందోళనతో, ఇరువదవ పార్టీ మహాసభ స్టాలిన్ నిర్వచించిన కొన్ని సూత్రాలను గురించి ఇట్టి విమర్శనాలను కొన్నిటిని చేసింది. ఈ విషయంలోకూడా మనం ఎట్టి సంకోచము ప్రదర్శించరాదు.

వ్యక్తిపూజాధోరణి ఫలితంగా. పార్టీ సభ్యుల చొరవ బాధ్యతాయుత ధోరణి అభివృద్ధికావు. పార్టీ సభ్యులందరిలోను, అన్ని స్థాయిలలోని పార్టీ నాయకత్వంలోను, చొరవ, బాధ్యతాయుత ధోరణిని పెంపుచేయవలసిన అవసరం ఎంతో ఉంది.

ఈ విషయమై, కామ్రేడ్ కృశ్చేవ్ తన నివేదికలో, మయకోవస్కీ పద్యాన్ని ఉదహరించారు. దాని సారాంశం ఇది:

"అతను ఉన్నతి పదవులలోకి వెళ్ళాడు. తన కుర్చీకి అంటిపెట్టుకుని కూర్చుంటాడు. తన కంటికి కనపడే విషయం తప్ప మరొకటి చూడడు. అతని బుర్రనిండా అనేకమైన 'సిద్ధాంతా' లున్నాయి. పార్టీ పరీక్షలన్నీ ఉత్తీర్ణుడయ్యాడు. కాని అసలు, కమ్యూనిజాన్ని గురించిమాత్రం అతను మరిచిపోయాడు. అతనికన్నీ స్పష్టంగా ఉన్నాయి. ఇతరులంతా అదనంగా తెలుసుకోవలసిందేమున్నది? కనుకపైనుంచి వచ్చే సూచనలను, సలహాలకు ఎదురుచూస్తూఉంటాడు. ఆలోచన అంతా నాయకులకు వదలివేశాడు."

ఇదీ పరిస్థితి. నాయకులు మాత్రమే ఆలోచిస్తే చాలనని భావించరాదు. కమ్యూనిస్టు లందరూ తమ బాధ్యతలను గురించి ఆలోచించుకోవాలి. ఆలోచనా విరహితులైన మరుగుజ్జులు కమ్యూనిస్టుపార్టీకి అవసరం లేదు.

కమ్యూనిస్టు లందరు చురుకుగా ఉండాలి. పార్టీమహాసభ కేంద్ర కమిటీ ఆమోదించిన రాజకీయ విధానాన్ని సరిగా ఆచరణలో పెట్టడానికి కార్యకర్తలా కృషిచేయాలి. కార్మిక వర్గ ఐక్యతను, ఒక కొత్త ప్రజా సంఘటనను నిర్మించేందుకు కృషి చేయాలి.

బూర్జువా సిద్ధాంతాలను అనుసరించే కొందరు, పార్టీ మహాసభ నిర్ణయాలను అవకాశంగా తీసుకొని మనపై దాడిచేయాలని చూస్తున్నారు. పార్టీ సిద్ధాంతాలకు, ప్రయోజనాలకు, క్రమశిక్షణకు విరుద్ధమైన తమ చర్యలను సమర్థించుకోవాలని అనుకుంటున్నారు.

బూర్జువా సిద్ధాంతాలను ఎదిరించవలసిన అవసరాన్ని పార్టీ మహాసభ అలక్ష్యం చేయలేదు. పైపై చెచ్చు, మార్క్సిస్టు - లెనినిస్టు సిద్ధాంతాన్ని పదునుపెట్టవలసిన అవసరాన్ని గురించి, తప్పుడు వ్యాఖ్యానాలను ఖండించవలసిన అవసరాన్ని గురించి పార్టీ మహాసభ నొక్కిచెప్పింది.

కొన్ని కొన్ని సిద్ధాంత పొరపాట్లను పార్టీ మహాసభ ప్రస్తావించి వాటిని ఖండించింది. వస్తుమారకపు పద్ధతిని ప్రవేశపెట్టటం ద్వారా, త్వరితగతిని సోవియట్‌లో ప్రభుత్వ వ్యవస్థనే రద్దు చేయవచ్చునని కొందరు ప్రతిపాదించారు. ఈ ప్రతిపాదనలు ఆధారరహితములని పార్టీ మహాసభ స్పష్టం చేసింది. సోవియట్ ఆర్థిక విధానంలో ప్రధమ దశలో మాత్రమే భారీ పరిశ్రమలకు అత్యధిక ప్రాధాన్యత ఇవ్వటం అవసరం అని ఇప్పుడు ఆ సూత్రాన్ని పాటించనక్కరలేదని కొందరు చేసిన సూత్రీకరణలనుకూడా పార్టీ మహాసభ త్రోసిపుచ్చింది.

సోమలిస్టు నిర్మాణంలో సాధించిన విజయాలను తక్కువ అంచనావేసే ధోరణినికూడా పార్టీ మహాసభ ఖచ్చితంగా నిరాకరించింది. అలా చేయడంద్వారా సోమలిస్టు ఆర్థికాభివృద్ధిలోని ప్రధాన సూత్రాలను పార్టీ మహాసభ స్పష్టం చేసింది.

శాంతియుత సహజీవనం, పెట్టుబడిదారీ విధానంలో ఆర్థికపోటీ అనే సూత్రాలనాధారంచేసుకొని బూర్జువా సిద్ధాంతాలకు వ్యతిరేకంగా జరిపే పోరాటాన్నిమైనం తగ్గించుకోవాలని కొందరుచేసే వాదనలను సోవియట్ పార్టీ కాంగ్రెసు నిశితంగా ఖండించింది.

అంతేకాదు, కామ్రేడ్ కృశ్చేవ్ యిలా అన్నారు:

"విరుద్ధ సాంఘిక విధానాలుగల దేశాలు శాంతియుత సహజీవనం అనుసరించవలసిన సూత్రం పూర్తిగా సరియైన సూత్రం. అయితే కొందరు ఈ సూత్రాన్ని సిద్ధాంత రంగానికి కూడా వర్తింపచేయాలని చూస్తున్నారు. ఇలా చేయటం చాలా ప్రమాదకరం. పెట్టుబడిదారీ విధానంతో శాంతియుత సహజీవనాన్ని, ఆర్థిక పోటీని మనం కోరుతున్నామంటే, దాని అర్థం, బూర్జువా సిద్ధాంతానికి వ్యతిరేకంగా, పెట్టుబడిదారీ మనస్తత్వి అవశేషాలకు వ్యతిరేకంగా, మనంచేసే పోరాటాన్ని త్యజించాలని అర్థం కానే కాదు. బూర్జువా సిద్ధాంతాల బలహీనతలను మనం నిర్వికారంగా విమర్శించాలి. ఆ సిద్ధాంతాలు ఎంత అభివృద్ధి నిరోధకమైనవో, ప్రజలకు ఎంత హానికరమో, నిరంతరాయంగా స్పష్టం చేస్తూ వుండాలి."

గుణపాఠాలు

కామ్రేడ్స్, సోవియట్ పార్టీ ఇరువదవ మహాసభ మనకు అనేక గుణపాఠాలను నేర్పుతున్నది. మన పార్టీ కార్యాచరణను అభివృద్ధిచేసుకోటానికి ఉపయోగపడే అనేక బోధనలను చేస్తున్నది.

పెట్టుబడిదారీ, సోషలిస్టుశిబిరాల మధ్య జరిగే శాంతియుత పోటీలో, సోషలిజం జయప్రదం కాగలదన్న దృఢమైనవిశ్వాసాన్ని పార్టీ మహాసభ వెలిబుచ్చింది.

సోవియట్ యూనియన్ కమ్యూనిజంవైపు జయప్రదంగా పురోగమిస్తూ కొత్త కొత్త విజయాలను సాధిస్తున్నది. అన్ని దేశాలలోని కార్మికవర్గమునుయొక్క, ప్రజా సామాన్యముయొక్క పోరాటాలకు గొప్ప భవిష్యత్తు ఉన్నది. ఈ రెండు విషయాలనుకూడా పార్టీ మహాసభ బోధించింది.

సోవియట్ పార్టీ మహాసభ అతి ప్రధానమైన కొన్ని సిద్ధాంత సమస్యలను పరిష్కరించింది. తత్ఫలితంగా మొత్తం అంతర్జాతీయకార్మికోద్యమంయొక్క కార్యాచరణ, సాధారణమైఖరి ఎంతో అభివృద్ధి చెందగలవు.

సోవియట్ పార్టీమహాసభ నిదేశకలను, ప్రధానమైన ప్రసంగాలను అధ్యయనం చేయవలసిన అవసరాన్ని గురించి నేనువేరే నొక్కిచెప్పనక్కరలేదు.

ఈ నిదేశకలకు అత్యధికమైన రాజకీయప్రాముఖ్యత ఉన్నది. కామ్రేడ్ కృశ్చేవ్ నిదేశకతోపాటు, ఈ నిదేశకలన్నీ ప్రకటించబడినవి. ఈ నిదేశకలను జాగ్రత్తగా అధ్యయనం చేయుటద్వారా, మన సిద్ధాంత పరిపక్వత వృద్ధిచెందుతుంది. మనలను ఎదుర్కొనే పోరాటాలలో జయప్రదంగా పాల్గొనగలము. ప్రపంచ కమ్యూనిస్టుపార్టీని ఎంతో బలపరుచుకోగలము. కార్మికవర్గాన్ని, ప్రజలను, విజయవంతంగా ముందుకు నడిపించగలం.

కామ్రేడ్స్, మార్క్స్, ఏంగెల్స్, లెనిన్, స్టాలిన్ సూత్రాలకు విశ్వాసపాత్రులమై ముందుకు సాగుదాం. విశ్వాసంతో, ధైర్యంతో కార్యాచరణద్వారా కార్మికవర్గ ఐక్యతను సాధించుదాం. జాతీయ ప్రజాతంత్ర శక్తులన్నిటినీ సమీకరించుదాం. ఆర్జిరియాలోయుద్ధవిరమణజరగాలని, రాయబారాలు ప్రారంభంకావలెనని కృషిచేద్దాం. ఫాసిస్టు ప్రమాదాన్ని ఎదుర్కొందాం. కార్మికుల జీవితప్రమాణాన్ని రక్షించటానికి, నిరాయుధీకరణను, నూతన ప్రజాతంత్ర సంఘటనను సాధించటానికి ముందుకు సాగుదాం.

సోషలిజం, కమ్యూనిజం వైపుగా పురోగమించటాని కత్యవసరమైనపార్టీ ఐక్యతను వృద్ధిచేసుకుందాం.

మన పార్టీలో కొత్త సభ్యులను చేర్చుకునేందుకు, కార్మికవర్గ మిలిటెంట్లను హెచ్చుచేసేందుకు కృషి చేద్దాం. ప్రపంచ ప్రజలకు నాయకత్వం వహిస్తూ, ప్రపంచ కార్మికవర్గం శాంతి, జాతీయ విముక్తి, సామ్యవాదం, సాంఘిక పురోగమనంకొరకు పోరాడుతున్నది.

సోవియట్ కమ్యూనిస్టు పార్టీ వర్ధిల్లుగాక!
అజేయమైన మార్క్సిస్టు-లెనినిస్టు సిద్ధాంతం వర్ధిల్లుగాక!
కార్మికవర్గ ఐక్యత వర్ధిల్లుగాక!
కమ్యూనిజం వర్ధిల్లుగాక!

స్టాలిన్‌పై విమర్శలు: బెవిన్ హూవర్ అభిప్రాయం

వాషింగ్టన్, మార్చి 21

స్టాలిన్‌పై సోవియట్ నాయకులు విమర్శలు సాగిస్తున్నప్పటికీ, ప్రపంచ కమ్యూనిస్టు లక్ష్యాలు మారలేదని, అమెరికాయే గాక, దాని మిత్ర రాజ్యాలు కూడా భావిస్తున్నవని బెవిన్ హూవర్ నేడు పేర్కొన్నారు.

అనేక విషయాలకు కేంద్రకమిటి అనే విషయంగురించి, వాటిని సాగిస్తున్నవారు తప్ప మరెవ్వరూ స్పష్టమైన జవాబు చెప్పలేరని ఆయన అన్నారు.

ఇంకా ఇలా అన్నారు:

"లెనినిజం అనే పుస్తకంలో స్టాలిన్ సూచించిన మార్గాలకు భిన్నమైనవాటిని ఈ నాడు సోవియట్‌లో సమిష్టి నాయకత్వం అనుసరిస్తున్నది. అందుచేత, ఆయన రచనలన్నింటినీ నిరసించక పోయినా, ఆయనకు సంబంధించిన కొన్ని విషయాలనైనా వారు ఖండించవలసి వచ్చింది. బహుశా వారు స్టాలిన్‌నీ, ఆయన సిద్ధాంతాలను ఆమూలాగ్రంగా నిరసించాలని నిశ్చయించుకొని వుండవచ్చు."

ఇందువల్ల అమెరికా మిత్రులకు ప్రమాదకరమైన పరిణామాలు సంభవిస్తాయా అని ప్రశ్నించగా, ప్రాథమిక కమ్యూనిస్టు లక్ష్యాలు మారలేదన్న విషయంలో అమెరికా మిత్రులకు సందేహంలేదన్నారు. అందుచేత తాము అజాగ్రత్తగా వుండే సమస్య లేదన్నారు.

పరరాష్ట్రాలలోని తెలుగు భాషాప్రాంతాలు

శాసనసభలో వాయిదా తీర్మానం త్రోసివేత

కర్నూలు, మార్చి 21

మైసూరు, ఒరిస్సా, మద్రాసు తదితర పొరుగురాష్ట్రాలలోని తెలుగు భాషాప్రాంతాలను ఆంధ్రలో చేర్చే విషయం రాష్ట్రాల విభజన బిల్లులో చేర్చనందుకు సభను వాయిదా వేయాలని శ్రీ వావిలాల గోపాలకృష్ణయ్య నేడు ప్రవేశపెట్టిన తీర్మానాన్ని స్పీకరు త్రోసివేశారు.

ఇది కేంద్రానికి సంబంధించిన విషయమనీ, రాష్ట్రాల బిల్లు చర్చకు వచ్చినప్పుడు దీనిని చర్చించవచ్చుననీ స్పీకరు తెలియజేశారు.

ఉక్కు పరిశ్రమలో భారతీయులకు సోవియట్ తరిపీదు

లోక్‌సభలో మంత్రివివరణ

న్యూఢిల్లీ, మార్చి 21

భారత ఉక్కు పరిశ్రమల్లో పనిచేసే కార్మికులకూ, సాంకేతిక నిపుణులకూ, ఇంజనీర్లకూ సోవియట్ సాంకేతిక నిపుణులు ఇవ్వబోయే తరిపీదు వివరాలను నేడు ఉక్కు ఇనుము శాఖల మంత్రి శ్రీ టి. టి కృష్ణమాచారి లోక్‌సభలో ప్రకటించారు.

శ్రీ ఎ.కె.సేన్ అడిగిన ఒక ప్రశ్నకు ఆయన జవాబిస్తూ ఇలా తెలియపరిచారు.

ప్రాథమిక విద్యాభ్యాసంచేసి అసలు పైపుణ్యంలేని లేదా ఏదోకొద్ది పాటిపైపుణ్యంగలిగినట్టి 4500 మందికి రెండు నెల్లనుండి తొమ్మిది నెల్లలో ప్రాథమిక తరిపీదు ఇస్తారు.

లోగడ కొంత అనుభవంగల 300 మందికి ఏడాదిపాటు సప్లిమెంటరీ తరిపీదునిస్తారు. ప్రాథమిక తరిపీదు పొందిన వారిలో 40 మందికి కూడా వారితో పాటే ఏడాది తరిపీదిస్తారు.

యోగ్యతలువుండి లోగడ ఉక్కు పరిశ్రమలో ప్రత్యక్షానుభం మాత్రంలేని ఇంజనీర్లూ, సాంకేతికనిపుణులూ 500 మందికి ఉన్నతస్థాయి తరిపీదిస్తారు.

ఇందులో సప్లిమెంటరీ తరిపీదు పొందినవారిలోంచి 300 మందినీ, ఉన్నతస్థాయి తరిపీదు పొందినవారిలోంచి 135 మందినీ, మేలు తరిపీదు కోసం సోవియట్ యూనియన్ పంపిస్తారు.

ఈ తరిపీదుపథకం ఈఏడు ఏప్రిల్ 1వ తేదీనుంచీ అమల్లోకి వస్తుంది.

ఉస్మానియా యూనివర్సిటీ

కేంద్రానికి వప్పచెప్పరాదని హైద్రాబాదు శాసనసభలో పలువురు సభ్యుల ఉద్ఘాటన

హైద్రాబాద్, మార్చి 21

ఉస్మానియా విశ్వవిద్యాలయాన్ని కేంద్రానికి వప్పజెప్పరాదని ఇవాళ హైద్రాబాద్ శాసనసభలో పలువురు సభ్యులు పునరుద్ఘాటించారు.

శాసనసభ ఇవాళ స్థానిక పరిపాలన, విద్య, శాసనసభా శాఖపద్దులపై చర్చ ప్రారంభించింది.

ప్రతిపక్ష నాయకుడు శ్రీ వి. డి. పాండే ప్రజాతంత్ర పద్ధతులకు, ప్రణాళికా పద్ధతులకు అనుగుణంగా విద్యావిధానాన్నిమార్చడంలో ప్రభుత్వం శ్రద్ధ వహించలేదంటూ ఇవ్వాళ అన్నారు:

"హైద్రాబాద్‌లో నిజాం కాలంలో మాతృభాషను అణచిపెట్టడంవలన కలిగిన నష్టాన్ని సరిదిద్దే టందుకై ప్రభుత్వం శ్రద్ధతీసుకోలేదు. ప్రధానంగా జిల్లాలన్నింటా ఆ యా భాషలలో కాలేజీలు, హైస్కూళ్ళు పెంచాలి. మరాట్వాడాకు వేరేయూనివర్సిటీకావాలని చాలకాలంగా తెలుపుతున్న వాంఛ నింతవరకూ సఫలం చేయలేదు.

"ఆఫిలియేటింగ్ యూనివర్సిటీని నిర్మిస్తే రెండు మూడులక్షల కన్న ఎక్కువకాదని తెలుస్తున్నది. కనుక ఆ ప్రయత్నం వెంటనే జరగాలి.

"ఉస్మానియా యూనివర్సిటీని తెలంగాణా విద్యాకేంద్రంగా వుంచాలిగాని కేంద్రానికి వప్పచెప్పరాదు. ఈ ఏడాది యూనివర్సిటీకిచ్చే ధనాన్ని వేర్వేరు భాషాప్రాంతాల అవసరాలను సరిదిద్దేవిధంగా విధించి ఇవ్వాలి. హిందీ విశ్వవిద్యాలయం నిర్మించినా, లేకపోయినా హిందీలో విద్యబోధించే కాలేజీని పెంటనే ఇక్కడ ప్రారంభించడం మంచిది."

శ్రీ జి. గోపాలరావు (ఫ్రంట్) ప్రసంగిస్తూ, మ్యూజియంలో రెండు వేల ఏళ్ళ క్రితంనాటి వస్తువులనేగాక ఈనాటి అభివృద్ధులనుకూడా ప్రదర్శనకు పెట్టాలన్నారు.

సాంకేతిక శిక్షణా విద్యాలయాలను ప్రతి భాషాప్రాంతంలోను ఏర్పరచి, వీడాది, రెండేళ్ళపాటు శిక్షణయిచ్చి నిపుణుల్ని త్వరగా తయారుచేసుకోగలిగితేనే పంచవర్ష ప్రణాళికను సఫలం చేయగలుగుతామన్నారు.

శ్రీ వాసురావు దేశముఖ్ (పెజెంట్స్ అండ్ వర్కర్స్)మరాఠీలోప్రసంగిస్తూ విద్యాశాఖ డైరెక్టరు మొదలు యినవారు పెద్ద వుద్యోగులు ఆర్. ఎస్. ఎస్.కు చెందినవారనీ, అభివృద్ధికర అభిప్రాయాలు కలవారిని కమ్యూనిస్టులనే పేరుపెట్టి తొలగించుతున్నారనీ అన్నారు.

శ్రీ అబ్దుల్ రహమాన్ (ఫ్రంట్) అల్పసంఖ్యాతుల భాషలలో, విద్యాలయాలు నెలకొల్పడం చాల అవసరం అన్నారు.

శ్రీ అంబాకారావ్ ఘాటే (పెజెంట్స్ అండ్ వర్కర్స్) ప్రసంగిస్తూ, హైదరాబాద్ పాతబస్తీలలో టీచర్ల జీతాలను ప్రభుత్వము తనట్రెజరీల ద్వారా పంచే ఏర్పాటు చేస్తేతప్ప మేనేజర్ల దౌర్జన్యాలు తప్పవు అన్నారు.

శ్రీ అన్నాజీరావు గవానే (యు. పి. పి.) ప్రసంగిస్తూ, నిర్బంధ ప్రాథమికవిద్యను అమలు జరపడంలో ప్రభుత్వం ప్రథమ పంచవర్ష ప్రణాళిక అంచనాలలో సగంకూడా పూర్తి చేయలేకపోయిందన్నారు.

శ్రీ దేవీసింగ్ చౌహాన్ (కాం.) ప్రసంగిస్తూ, ప్రభుత్వం ప్రాథమిక విద్యకు కేటాయించిన ధనం చాలదన్నారు.

ప్రాథమిక విద్యను నిర్బంధం చేయడానికి సిద్ధపడిన ప్రభుత్వం చేయవలసినంత ఖర్చును దానిమీద చేయడం లేదన్నారు. యూనివర్సిటీ విద్యపై ఎక్కువ ఖర్చుచేస్తున్నామనీ, దానికంటె ప్రాథమిక విద్యకుప్రాధాన్యత చూపాలనీ అన్నారు. మనదేశం వ్యవసాయ ప్రధానంగాక పారిశ్రామిక ప్రాధాన్యత పొందగలగాలంటే సాంకేతిక విద్యాలయాలు చాలవృద్ధి పొందాలన్నారు. మరాట్వాడాలో విద్యార్హత వయస్కులగల వారిని దృష్టిలో పెట్టుకొని గత పంచవర్ష కాలంలో విద్యకోసం ఖర్చు చేయలేదన్నారు. రెండోపంచవర్ష కాలంలోకూడా ఆదేకనలడుతూం దన్నారు.

(మరాట్వాడాకు విశ్వవిద్యాలయం చాల అవసరం అని శ్రీ చౌహాన్ ప్రసంగిస్తున్నప్పుడు కొంతమంది సభ్యులు ఈవిధంగా మీరు మంత్రిగా వున్నప్పుడే అవసరం కనబడలేదా అన్నారు).

శ్రీ చౌహాన్ మాట్లాడుతూ, రాష్ట్రా విభజనతో కొత్తసమస్యలు వస్తాయన్నారు. మరాట్వాడాలోని స్కూల్ ఫైనల్ విద్యార్థులు బొంబాయి యూనివర్సిటీలో ఇబ్బంది పడతారనీ, ఆదేస్థితి కాలేజీలు, సాంకేతిక విద్యల విషయంలోకూడా ఎదుర్కోవలసి వుంటుందని అన్నారు. ఆదృష్టితో మరాట్వాడాకు విశ్వవిద్యాలయం కావాలనీ, దానికి సాంకేతిక విద్యనుకూడా వప్పచెప్పాలనీ అన్నారు.

శ్రీ దాజీశంకర్ (ఫ్రంట్): ప్రసంగిస్తూ రాష్ట్రంలోకల్లా ఆదిలాబాద్‌జిల్లా సర

ఖమ్మం జిల్లా కలక్టరు పవతి తల్లిప్రేమ

గార్ల ఆస్పత్రిని కల్లూరుకు తరలించే యత్నం

(విశాలాంధ్ర విలేఖరి)

గార్ల, మార్చి 19

ఖమ్మంజిల్లా గార్ల పురపాలకసంఘంపట్ల కలక్టరు అనుసరిస్తున్న ధోరణినిచూస్తే సవతితల్లి ప్రేమ చూపుతున్నట్లు బోధపడ్తుంది.

గార్ల పురపాలక సంఘం పీపుల్సు డెమోక్రటిక్ ఫ్రంటు అధ్వర్యాన నమపుడుతోంది. ఫ్రంటు అభ్యర్థులుగా ఎన్నికైన వారిలో కమ్యూనిస్టు పార్టీ సభ్యులు, వైతుసంఘ అభిమానులు అత్యధికంగా ఉన్నారు. పట్టణజనభా 10 వేలు.

కాంగ్రెసు వాదులు పురపాలక సంఘాన్ని తమ హస్తగతం చేసుకునేటందుకు చేసిన విఫల యత్నాలనంతరం పురపాలక సంఘాన్ని అప్రతిహత పాజ్యేసేందుకు అవసరమైన చర్యలు ప్రారంభించారు. వారికి అన్ని విధాల సై అధికార్లు చేయూత నిస్తున్నట్లు క్రింది ఘటనలవల్ల తెలుస్తుంది.

ప్రభుత్వ ఆస్పత్రి

గత 20 సంవత్సరాలనుంచి ఇచ్చటి ప్రజలకు కొద్దో - గొప్పో - ఉన్న దాంట్లో ఉపయోగ పడ్తున్న ఆస్పత్రిని మధిర తాలూకాలో మాదు న్నరవేలు జనాభా కలిగిన కల్లూరు గ్రామానికి మార్చేందుకు తీవ్ర ప్రయత్నాలు సాగుతున్నాయి. ఇలాంటి దురంతానికి జిల్లా కలక్టరు పూనుకున్నాడు. ఈ వార్త పొక్కగానే స్థానిక ప్రజలు వైద్యశాఖ డైరెక్టరుకు అసంఖ్యాకంగా దరఖాస్తులు తంతులు కురిపించారు. ఈ నెల 6 వ తేదీన పురపాలక సంఘ సభ్యులు గొనుగుంట్ల వెంకటప్పయ్య, గంటి రామదాసు, మాచేటి కిషన్‌రావు గార్లు ఆరోగ్యశాఖ డైరెక్టరును కూడా కలుసుకున్నారు. ఇల్లందు నియోజకవర్గ శాసనసభ్యులు శ్రీ కె. ఎల్. నరసింహారావుగారి నాయకత్వాన వెళ్ళిన ఈ రాయబార వర్గానికి సమాధానమిస్తూ డైరెక్టరు తానూ ఏమీ చేయజాలనని అన్నారు. గార్ల జనాభాకన్న కల్లూరు జనాభా ఎక్కువని, అందువేత ఆస్పత్రిని కల్లూరుకు మార్చాలని జిల్లా కో-ఆర్డినేషను కమిటీద్వారా నిర్ణయించబడిందని కలక్టరు రిపోర్టు పంపినట్లు తెలియజేశారు. ఈ రిపోర్టు ఆధారంతో తాను ఆస్పత్రిని కల్లూరుకు మార్చాలని నిశ్చయించినట్లు డైరెక్టరు తెలియజేశారు.

పదివేల జనాభా కలిగి పురపాలక సంఘం వీస్తడి పనిచేస్తున్న గార్ల పట్టణంనుంచి మూడున్నరవేల జనాభా ఉన్న కల్లూరుకు ఆస్పత్రిని తరలించటం న్యాయంకాదని అచ్చట మరో ఆస్పత్రిని ఏర్పాటు చేయటం ఏమంత కష్టమైన పనికాదని ప్రతినిధివర్గ సభ్యులు డైరెక్టరుకు తెలియజేశారు. ఖమ్మంజిల్లాలో ఇంతవరకు కో-ఆర్డినేషను కమిటీ అంటూ లేదనికూడా స్పష్టంచేశారు.

ఆ తర్వాతే ఖమ్మంజిల్లా శాసన సభ్యులు శ్రీ కె.ఎల్. నరసింహారావు, ఊకె నాగమణ్య, కర్నాటి కృష్ణమ్య, రెంటాల బాలగురుమూర్తి, కొండ బోలు వెంకయ్యగార్లతోకూడిన మరో ప్రతినిధివర్గం ఈ నెల 8 వ తేదీన వైద్యశాఖమంత్రి కలిసి గార్ల ఆస్పత్రిని తరలించటం ఏవిధంగా అసంబద్ధమో వివరించారు. గార్ల ప్రజలకు న్యాయంచేయనని ప్రతినిధివర్గ సభ్యులకు మంత్రి హామీ ఇచ్చారు.

గార్ల మాజీసర్పంచు మున్సిపాల్టీకి చెందిన రు. 18 వేలు స్వంతానికి వాడుకొన్నాడు. పురపాలకసంఘం, వి. డి. ఎల్. కాన్సిల్లు చేతుల్లోకి వచ్చినప్పటినుంచి (1950) ఈ డబ్బు రాబట్టాల్సిందిగా ప్రభుత్వాన్ని కర్నాటి కృష్ణమ్య ఈ డబ్బును మిదరం చేయాలని ప్రభుత్వాన్ని కోరింది. ఈ జాగ్రత్తలు హైద్రాబాదు రాజప్రముఖు ఆంచరంగికి కార్యదర్శిగాకూడ పనిచేస్తున్నాడు.

ఈడబ్బుకు సంబంధించిన విచారణ తంతు పేరుతో జిల్లాకలెక్టరు నుంచి తాసీల్దారుకు, తాసీల్దారునుంచి కలెక్టరుకు కాగితాలు తిరగడంతప్పితే గతఅయిదు సంవత్సరాల కాలంలో జరిగిన పని మీసమంతైనా కనిపించదు. ప్రతి విచారణ వాయిదాకు జాగ్రత్తగా తన ప్రతినిధిని పంపుతానంటూనే మూడు సంవత్సరాలు గడిపాడు.

మున్సిపాల్టీ ప్రతినిధివర్గం ఈ నెల 8 వ తేదీన స్థానిక పరిపాలనామంత్రికి ఈవిచారణ తంతును సవివరంగా తెలియజేసింది. ఈ డబ్బు దళ పరిచేందుకు మంత్రి వాగ్దానంచేశారు.

ఇదిలాఉండగా పట్టణ ప్రజలకు రావాల్సిన మరో ఆరువేల రూపాయిలను కూడా జిల్లాబోర్డు చెల్లించకుండా కాలయాపన చేస్తున్నది. జిల్లాబోర్డు అధ్యక్షులు జిల్లా కలెక్టరేనని వివరం ఇవ్వటకు గమనార్హం.

ప్రజలకు రావాల్సిన వేలయాపాయిలురాబట్టేందుకు ఏంస్థాన-పూర్వస్థం గడిచినా మౌనం వహించే జిల్లా కలక్టరు ప్రజల సౌకర్యంకోసమే ఆస్పత్రిని కల్లూరుకు మార్చ పూనుకున్నారో లేక కాంగ్రెసు రాజకీయ మహోధ్యానంలో సమిధగా ఉపయోగపడ్తూ వైదురంతానికి పాల్పడ్డారో ప్రజలే నిర్ణయించుకోవాలని అన్నారు.

ప్రభుత్వం వెంటనే చౌక డిపోలేర్పాటుచేయాలి

తెనాలి తాలూకా వ్యవసాయకూలీ సంఘ కార్యకర్తలసభ డిమాండు

తెనాలి, మార్చి 20

ఆహారధాన్యాల ధరలు రోజు రోజుకు పెరిగి పోతున్నందున ప్రభుత్వం వెంటనే చౌకడిపోలు యేర్పాటుచేసి పేదలను ఆదుకోవాలని కోరుతూ గుంటూరుజిల్లా తెనాలి తాలూకా వ్యవసాయకూలీసంఘ కార్యకర్తలసభ తీర్మానించింది.

ఈనెల 17 వ తేదీన ఇక్కడ జరిగిన యీ సభకు శ్రీ జెట్టి సత్యానందంగారు అధ్యక్షత వహించారు. రాష్ట్రీ వ్యవసాయకూలీసంఘ నాయకులు శ్రీ గుంటూరు శాపనయ్యగారు ప్రత్యేక ఆహ్వానంపై సభకు హాజరయ్యారు. తాలూకాలోని వివిధ గ్రామాలకు చెందిన 50 మంది కార్యకర్తలుకూడా సభకు హాజరయ్యారు.

చర్చల అనంతరం క్రింది తీర్మానాలు ఆమోదించబడినాయి.

ధాన్యంధరలు తాలూకా అంతటా రూ 28/- లుపైగా మార్కెట్లు రేటు వుండుటచే పేదలు కొనగలస్థితి దాటిపోయింది. గాన ప్రభుత్వము వారు చౌకడిపోలునుపెట్టి బియ్యం సప్లయిచేయాలని డిమాండు చేశారు.

వేమూరు, అనంతవరము, క్రాపు, కొల్లూరు, మున్నగు గ్రామాలలో హరిజనులకు యింట్లస్థలాలు కొన్ని వాయిదాపద్ధతులపై భూ మి ఖరీదు చెల్లించుకొనులాగున ఇచ్చియున్నారు. వాటికి యిప్పటికి 3/4 వంతులంవరకు కట్టియున్నారు. మిగతాఖరీదు కట్టలేక వ్యవసాయకూలీలు నా నా బా ధలు పడుచున్నా గ్రామాధికార్లు జ్ఞలు చేయుచున్నారు. గాన ఆ గ్రామాల పేదలు ప్రభుత్వమునకు కట్టవలసిన దానిని రద్దుచేయాలని కోరారు.

పాసైటీ లంకలు 2/3 వంతు భూమి మార్కెట్టు రేటుకు అమ్ముతామని, 1/3 వంతు భూమి వచ్చికబయస్సుగా మార్చుతామని అసెంబ్లీలో రివెన్యూ మంత్రి శ్రీ చంద్రమౌళిగారు చెప్పియున్నారు. దీనిని అమలుచేయుట పేదలు పొట్టగొట్టుటయే గాన దానిని ఉపసంహరించుకోవలయునని అభ్యర్థించారు.

తెనాలితాలూకా చావుబూరు గ్రామ కాపురస్తుడు శ్రీ కోలా వెంకటస్వామి మరణమునకు సంతాపమును తెలియజేశారు.

తాలూకా అంతటా 10,000 సభ్యత్వము చేర్పించవలయుననియూ, గ్రామకమిటీల నిర్మాణముచేయవలయుననియూ, సంఘనిధిగా రు. 1000 లు వసూలుచేయాలనీ కార్యక్రమము వేసుకొన్నారు.

తాలూకా వ్యవసాయకూలీ మహాసభ మే నెల మొదటివారంలో వేమూరులో జరుపవలయునని నిశ్చయించారు.

బందరు తాలూకా కాలో పంటలు నష్టం

తక్కావీ అప్పులు వసూళ్ళు వాయిదా వేయాలని అభ్యర్థన

బందరు, మార్చి 20

ఈ నెల 16, 17 తేదీలలో పెడనలో జరిగిన బందరు తాలూకా కమ్యూనిస్టు కమిటీ సమావేశం వివిధ సమస్యలపై చర్చించి క్రింది తీర్మానాలు చేసింది.

బందరు తాలూకాలో ఈ సంవత్సరం అధికభాగం భూములు అగ్ధపంటకన్న తక్కువగా పండింది. మచ్లీశ్వరం ఫిర్కాలోను, నందమూరు, బందరు ఫిర్కాలలో తీర ప్రాంతం అంతేయూ పంట ఎక్కువగా నష్టపడింది. చిన్నాపురం గ్రామంలో 1000 యకరాలకు శిస్తు రెమిషనుకూడా యిచ్చారు. ఈ పరిస్థితులలో ఎరువుల అప్పులు, తక్కావీ అప్పుల వాయిదాల వసూళ్ళ నిలుపుదల తాలూకా అధికారులు రైతుల పశువులను జప్తుచేయడం, బండిలిదొడ్డికి తోలడం, కుండాపట్టీ బయటచేయడం జరుగుతున్నది. ఈ విషయమై జిల్లా కలెక్టరుగారికి తాలూకా రైతు సంఘం తెరఫున వి. యస్. దాసుగారు పెయిటింగ్ హాల్స్ వీర్వరచాలనీ, కండిష్లను, స్టెరిక్లను ఆయా ప్రాంతాల భూమి తెలిసినవారినే వేయ్యాలనీ, ఒక భూమిప్రాంతంవారిని వేరొక భూమి ప్రాంతానికి బదిలీ చేయడం సాధ్యమైనంత తగ్గించాలని అన్నారు.

తర్వాతే యం. పి. పి. సభ్యుడు శ్రీ శ్రీపతిరావుకదం, అంకుశరావు భూతే, భుజంగరావు మున్నగువారలు ప్రసంగించారు.

భువనగిరి తాలూకాలో పరుగుల్లు పర్వం

మూడు గ్రామాల్లోని పరిపంటకు నష్టం

హైద్రాబాదు, మార్చి 20

నల్లగొండజిల్లా భువనగిరి తాలూకా తుర్కారం, బాల, సింగారము మొదలగు గ్రామాలందు వడగండ్ల వర్షము చేసిపైరు పూర్తిగా దెబ్బతింది. పైమూడు గ్రామాలందు దాదాపు 80 వేల రూపాయలకుపైగా నష్టమైనట్లు తెలుస్తూంది. పై గ్రామాలయ పనువు లసేకము చచ్చాయి. సాల్వ పురములో ఒక రైతుగూడా చనిపోయాడు.

పైవిధంగా యింత పెద్దనష్టము జరిగి వారము రోజులు గడిచినా అధికార్లు ఆ ప్రాంతానికి యింతవరకు వెళ్ళలేదు. ప్రభుత్వము యొక్క ఆశ్రద్ధవల్ల రైతాంగము పోతూంది. (వి. వి.)

రాజకీయపార్టీలు ఎన్నికల ప్రచారాలలో విద్యార్థులను ఉపయోగించడం జాతీయ ఏకానికి విరుద్ధమని కేంద్ర ప్రభుత్వం రాష్ట్ర ప్రభుత్వాలకు తెలియపరిచింది.

బందరు తాలూకాలో పంటనష్టం

తక్కావీ అప్పులు వసూళ్ళు వాయిదా వేయాలని అభ్యర్థన

బందరు, మార్చి 20

ఈ నెల 16, 17 తేదీలలో పెడనలో జరిగిన బందరు తాలూకా కమ్యూనిస్టు కమిటీ సమావేశం వివిధ సమస్యలపై చర్చించి క్రింది తీర్మానాలు చేసింది.

బందరు తాలూకాలో ఈ సంవత్సరం అధికభాగం భూములు అగ్ధపంటకన్న తక్కువగా పండింది. మచ్లీశ్వరం ఫిర్కాలోను, నందమూరు, బందరు ఫిర్కాలలో తీర ప్రాంతం అంతేయూ పంట ఎక్కువగా నష్టపడింది. చిన్నాపురం గ్రామంలో 1000 యకరాలకు శిస్తు రెమిషనుకూడా యిచ్చారు. ఈ పరిస్థితులలో ఎరువుల అప్పులు, తక్కావీ అప్పుల వాయిదాల వసూళ్ళ నిలుపుదల తాలూకా అధికారులు రైతుల పశువులను జప్తుచేయడం, బండిలిదొడ్డికి తోలడం, కుండాపట్టీ బయటచేయడం జరుగుతున్నది. ఈ విషయమై జిల్లా కలెక్టరుగారికి తాలూకా రైతు సంఘం తెరఫున వి. యస్. దాసుగారు పెయిటింగ్ హాల్స్ వీర్వరచాలనీ, కండిష్లను, స్టెరిక్లను ఆయా ప్రాంతాల భూమి తెలిసినవారినే వేయ్యాలనీ, ఒక భూమిప్రాంతంవారిని వేరొక భూమి ప్రాంతానికి బదిలీ చేయడం సాధ్యమైనంత తగ్గించాలని అన్నారు.

తర్వాతే యం. పి. పి. సభ్యుడు శ్రీ శ్రీపతిరావుకదం, అంకుశరావు భూతే, భుజంగరావు మున్నగువారలు ప్రసంగించారు.

ఆబ్కారి శాఖలో లంచగొండితనం

హైద్రాబాదు శాసనసభలో సభ్యుల విమర్శ

హైద్రాబాదు, మార్చి 20

ఇవాళ రివెన్యూ, ఆబ్కారీ ఆటవీ శాఖల మంత్రి పద్దులపై హైద్రాబాదు శాసనసభలో చర్చ ప్రారంభమైంది.

శ్రీ దాశేంకర్ (ఫ్రంట్) ప్రసంగిస్తూ అడవులను కొట్టించడం వల్ల రాను ప్రభుత్వమే నిర్వహించాలిగాని కంట్రాక్టర్లకి కివ్వరాదన్నారు. మధ్యప్రదేశ్‌లో అలాచేస్తున్నారనీ ఇక్కడకూడా దానిని ప్రవేశపెట్టాలనీ అన్నారు. కోపులపద్ధతివల్ల కంట్రాక్టర్లను అడవుల్ని ధ్వంసంచేసే అవకాశం లభిస్తుందని అందరూ ఎరిగివున్నా దానిని రద్దుచేయకపోవడం అన్యాయం అన్నారు. రైతులు తమ నిత్యావసరాల కివసరమయ్యే కలపకూడా తీసుకోరాదనే నిషేధం వుండడం లంచగొండితనం వృద్ధిపొందడానికీ, రైతులు నష్టపడడానికీ తోడ్పడుతూండేటప్పు ప్రభుత్వాదాయం పెరగడం లేదన్నారు. రైతులు తమ అవసరాలకు కావలసిన సామానులను అడవులనుండి తెచ్చుకోనివ్వాలన్నారు.

శ్రీ విశ్వనాథరావుసారె (సోషలిస్టు) ప్రసంగిస్తూ తాము కంట్రాక్టు పద్ధతికి వ్యతిరేకం కాదనీ, కాని దానిని కట్టుదిట్టంచేసి ప్రభుత్వాదాయాన్ని పెంచుకోవాలని కోరుతామన్నారు.

శ్రీ గోపిడి గంగారాం (సోషలిస్టు) ఆబ్కారీ శాఖలో చెట్లకు పెంబర్లు వేసేవానినుంచి, సర్కిల్ ఇన్‌స్పెక్టరు వరకూ లంచాలు తీసుకొనే పద్ధతులూ పంచుకొనే పద్ధతులూ వివరించారు.

శ్రీ రుక్మాజీపాటిల్ (కాంగ్రెసు) ప్రసంగిస్తూ హరిజనులకిస్తామన్న భూములన్నిటినీ పటేల్ పట్వారీలు ఆడవుల్లో లెక్క కట్టించి వారిని బాధిస్తున్నారన్నారు.

శ్రీ కట్టా రామిరెడ్డి (ఫ్రంట్) పోలీసు చర్యల అనంతరం స్థానాపులు, రుసుముల ధరలు పెంచబడ్డాయనీ, వానినిప్రక్కనున్న రాష్ట్రాల స్థాయికి పెంచించామన్నవాదం న్యాయం కాదని అన్నారు.

శ్రీ బి. ధర్మభిక్షం (ఫ్రంట్) ప్రసంగిస్తూ ఆబ్కారీ కంట్రాక్టర్లు ఉన్నచలిపర్సన్ని శ్రోత్రియంగా యీయం కులుచేయకివ్వాలని ప్రభుత్వం సౌకర్యాలు కల్పించడంలేదన్నారు.

విజయవాడ మునిసిపాల్టీ

ప్రకటన

1956-57 సంవత్సరానకు విజయవాడ మునిసిపాల్టీలోని లాట్రీస్థానం, అడ్వర్టయిజుమెంటులు మరియు హోర్డింగులకు ఫీజు వసూలు చేసుకొనుహక్కులను ది 27-3-56 మంగళవారము సాయంత్రం 3 గంటలనుండి పాటలు పూర్తియగువరకు మునిసిపల్ ఆఫీసులో తిరిగి వేలము చేయబడునని ఇందుమూలముగ తెలియజేయడమైనది.

వేలమునొక్క- విషయములు పురపాలకసంఘ కచేరీలో తెలుసుకొనవచ్చును. లేదా నోటిఫికేషను కాపీ అక్కడనే సకాలములో తెప్పించుకొనవచ్చును.

(సం) వై. గురురెడ్డి, కమిషనరు.

కన్నించుటలేదు

నా కుమారుడు చలసాని నాగేశ్వరరావు ది 14-8-1956 మధ్యాహ్నం 3 గంటలనుండి కన్నించుటలేదు. వయస్సు 14 సం. V ఫారము చదువుచున్నాడు. చామనచాయ, పొట్టిగా వుంటాడు. నిక్కరు, పొట్టిచేతుల తెలుపు చొక్కా ధరించియున్నాడు. ఆచూకీ తెలిపినవారికి తగిన బహుమాన మియ్యగలవారము.

చలసాని వీరరాఘవయ్య,
పున్నమ్మతోట, విజయవాడ - 2.

చలి జ్వరం...

1, 3 సంవత్సరములు పుట్టి, శాఖాహారులైన మగ బిడ్డలలో, లివర్ వ్యాధులు సామాన్యమని, మా లెక్కలప్రకారం తేలుచున్నది.

తరుచుగా అజీర్ణ వ్యాధులు, కడుపు ఉబ్బరము, చికాకు పడుట, కోపము, ఆకలి మందగించుట మొదలైన గుణములు లివర్ వ్యాధిని సూచించు లక్షణములు.

వీకలలో జమ్మిచారిని సలహా చేయండి.



జమ్మి లివర్ & స్ప్లీను వ్యాధులకు

జమ్మి వెంకటరమణయ్య & సన్స్
జమ్మి బిల్డింగ్స్, పైలాపూర్, మద్రాసు - 4.
ఫ్రాంచీ: విజయవాడ, అనంతపూర్ పి.టి., గుంటూరు కొమ్మ, విజయనగరము విభి., శ్రీకాకుళం విభి.

పనులులేక తొలగించబడిన ఆర్. టి. డి. ఉద్యోగులు

తిరిగి పనుల్లోకి తీసుకోబడ్తారని హైద్రాబాదు శాసనసభలో మంత్రి వెల్లడి

హైద్రాబాదు, మార్చి 19

రోడ్ ట్రాన్స్‌పోర్టు శాఖలో పనులు లేక తొలగించిన వారికి తిరిగి పనులు కల్పించబడ్తాయని ఇవాళ శాసనసభలో శ్రీ బిందూ వెల్లడిచేశారు.

హైద్రాబాద్ శాసనసభ నేడు సమావేశమయి హోంశాఖామంత్రి పద్దులపై శుక్రవారంనాడు చర్చించగా మిగిలిన రోడ్ ట్రాన్స్‌పోర్ట్‌శాఖ, సాంఘిక సేవా శాఖలపై జరిగిన చర్చలకు మంత్రి సమాధానమిచ్చారు.

చాలమంది సభ్యులు నిర్మాణాత్మక సూచనలిచ్చారని అభినందిస్తూ, వెనుకబడిన జాతులు, తరగతులకు నూటికి 18 వంతుల రిజర్వేషను పుంచటం ప్రభుత్వం విధానంగా అనుసరిస్తూందని వివరించారు. మిగిలిన శాఖలన్నింటిలాగే సోషల్ సర్వీసుశాఖ పద్దులు కూడా ఆడిట్ చేయబడుతున్నాయని, వాటి ఖర్చుల విషయమై బాధ్యత ఒక్క ఉపమంత్రిమోదగాక పూర్తిగా ఆ శాఖమోదనే వున్నదని అన్నారు. వ్యక్తులకిచ్చిన సొమ్ముకు జమా ఖర్చులు అక్కరుకు వచ్చాయన్నారు.

రోడ్ ట్రాన్సుపోర్టుశాఖ నిర్వహణంలో కార్మిక ప్రతినిధులకు స్థానం ఇవ్వటం ప్రభుత్వం అంగీకరిస్తూందని, రెండు మూడు నెలలలో ఆ ఏర్పాట్లు జరుగుతాయనీ అన్నారు. కార్మికులు ఏ సంఘంలో చేరాలనే విషయమై ప్రభుత్వం కలగ జేసుకోదనీ, రిక్ష్లాజాబితాలో యూనియనుతో సంబంధాలు పెట్టుకోవడం అనేది తమ విధానమనీ అన్నారు. భవనం వారిం చడం వంటి కారణాన తొలగించబడిన వుద్యోగుల్నికూడా మరల చేర్చుకోవాలనడం న్యాయంకాదు. పనులులేక తొలగించిన వారికి అగ్రణ్యతతో మరల వుద్యోగాలు నిస్తారనీ అన్నారు. ఆర్. టి. డి. స్టాఫ్సుకు వచ్చిన సామాను తమ హయాములో ఆడ్డు రుచ్చిందికాదనీ, ఏవాటి ఆర్డరు ప్రకారమో నిరుడు వచ్చిందనీ అన్నారు. అవకాశం లభించినకొద్దీ ప్రభుత్వం బస్సుశాఖలను పెంచడం ప్రభుత్వోద్దేశమనీ, ప్రత్యేక యజమానులతో సహకరించి ప్రయాణాల సౌకర్యం వృద్ధిపరచడం ప్రభుత్వోద్దేశమనీ అన్నారు. అందుకే వుద్యోగులు ప్రభుత్వ బస్సులులేని సమయంలో వాటికోసం ప్రయాణీకుల్ని నిలబెట్టి వుంచడంగాక, ప్రత్యేక బస్సులకు పంపుతూండి వుంటారనీ, అది ప్రభుత్వాదాయానికి నష్టం కలిగిస్తున్నట్లు తీసుకోరాదనీ అన్నారు.

ఒక దశలో కమ్యూనిస్టు వైదీలతో ఇంటర్వ్యూలలో సి. ఐ. డి. లుండడం అవసరం అని భావించ బడిందనీ, అడే ఆచారం యిప్పటికీ కొనసాగుతోందనీ, కొత్త పరిస్థితులలో కావల సిన మార్పులను ఆలోచిస్తున్నామనీ అన్నారు.

ఇక వ్యభిచార గృహాలవిషయమై వివడమైతే ఎన్నో వింటామనగాని ఆధారాలు లేనిదే ఎవరూ చేయగలది వుండదన్నారు. అలాగే పోలీసు కేసులు అబద్ధం కావచ్చనేమోగాని వానిని నిర్ణయించవలసింది కోర్టులు అనీ, దాని నిక్కడ చెప్పినందువలన లాభంలేదని అన్నారు. ప్రతి పక్షం అనేక విషయాలపై మంత్రుల వద్ద పిర్యాదులు చేస్తున్నమాట (పోలీసు వుద్యోగస్తులగురించి)నిజమే కాని విచారణలో అవి చాలభాగం నిలబడడంలేదన్నారు. నిరూపించబడిన చోట వుద్యోగుల్ని శిక్షించామన్నారు. ఈ నాలుగేళ్ళలో 19 మందిని బర్తరఫ్ చేశామనీ, చాలా మందిని ఇతరవిధాల శిక్షించామని అన్నారు.

నిందితుల పంచిచెప్పడ్లని మంత్రి స్వయంగా ఎరిగివున్నా దానిని కోర్టుల నిర్ణయానికి వదలడంతప్ప ఏమీచేయడం సాధ్యంకాదని మంత్రి సభ్యుల ప్రతిప్రశ్నలకు సమాధానం ఇచ్చారు. చట్టంవిషయంలో కలగ చేసుకోకపోవడం ప్రభుత్వ విధానం అన్నారు.

చర్చలలోసందర్భంలో శ్రీ వి. డి. దేశపాండే ప్రసంగిస్తూ ప్రత్యేక ఆహ్వానంపై సభకు హాజరయ్యారు. తాలూకాలోని వివిధ గ్రామాలకు చెందిన 50 మంది కార్యకర్తలుకూడా సభకు హాజరయ్యారు.

చర్చల అనంతరం క్రింది తీర్మానాలు ఆమోదించబడినాయి.

ధాన్యంధరలు తాలూకా అంతటా రూ 28/- లుపైగా మార్కెట్లు రేటు వుండుటచే పేదలు కొనగలస్థితి దాటిపోయింది. గాన ప్రభుత్వము వారు చౌకడిపోలునుపెట్టి బియ్యం సప్లయిచేయాలని డిమాండు చేశారు.

వేమూరు, అనంతవరము, క్రాపు, కొల్లూరు, మున్నగు గ్రామాలలో హరిజనులకు యిండ్లస్థలాలు కొన్ని వాయిదాపద్ధతులపై భూ మి ఖరీదు చెల్లించుకొనులాగున ఇచ్చియున్నారు. వాటికి యిప్పటికి 3/4 వంతులంవరకు కట్టియున్నారు. మిగతాఖరీదు కట్టలేక వ్యవసాయకూలీలు నా నా బా ధలు పడుచున్నా గ్రామాధికార్లు జ్ఞలు చేయుచున్నారు. గాన ఆ గ్రామాల పేదలు ప్రభుత్వమునకు కట్టవలసిన దానిని రద్దుచేయాలని కోరారు.

పాసైటీ లంకలు 2/3 వంతు భూమి మార్కెట్టు రేటుకు అమ్ముతామని, 1/3 వంతు భూమి వచ్చికబయస్సుగా మార్చుతామని అసెంబ్లీలో రివెన్యూ మంత్రి శ్రీ చంద్రమౌళిగారు చెప్పియున్నారు. దీనిని అమలుచేయుట పేదలు పొట్టగొట్టుటయే గాన దానిని ఉపసంహరించుకోవలయునని అభ్యర్థించారు.

తెనాలితాలూకా చావుబూరు గ్రామ కాపురస్తుడు శ్రీ కోలా వెంకటస్వామి మరణమునకు సంతాపమును తెలియజేశారు.

తాలూకా అంతటా 10,000 సభ్యత్వము చేర్పించవలయుననియూ, గ్రామకమిటీల నిర్మాణముచేయవలయుననియూ, సంఘనిధిగా రు. 1000 లు వసూలుచేయాలనీ కార్యక్రమము వేసుకొన్నారు.

తాలూకా వ్యవసాయకూలీ మహాసభ మే నెల మొదటివారంలో వేమూరులో జరుపవలయునని నిశ్చయించారు.

బంజరు సాగుదార్లను తొలగించరాదు

బందరు తాలూకాలో చిన్నాపురం, నేలపుర్రి గ్రామంలో పట్టా భూమి - బంజరుభూమి కలిసి 2½ యెకరాలకు తక్కువగా ఉన్న పేద రైతులు 100 మందికి పైగా 20 సం॥ నుండి అనభ్యంతరమైన బంజరును సాగుచేస్తున్నారు. రాజకీయ బాధితులకు భూములు యివ్వడం కోసం పై శివాయి జమాదార్లను భూములనుండి తొలగిస్తూ బందరు పి. డి. ఓ. గారు నోటీసు 55 సం॥ మార్చిలో పంపియున్నారు. తరువాత డిసెంబరులో రైతులపంట వేలం వేయుటకు ఆర్డర్లు పంపినారు. తాలూకారైతుసంఘం, శాసనసభ్యులు శ్రీ విశ్వేశ్వరరావు, శ్రీ పిల్లలమర్రి గార్ల కృషివల్ల తొలగింపు ఉత్తర్వులు నిలిపి, పంట రైతులకు వదలడం జరిగియున్నది కాని తొలగింపు ఉత్తర్వులు రద్దుచేయలేదు.

తిరిగి ఈ సంవత్సరం ఫిబ్రవరిలో నేలపుర్రి, చిన్నారం గ్రామాలలో వాల్గు కుటుంబాల పేదరైతుల భూములు రాజకీయ బాధితులకు గ్రామంటు చేస్తు న్నట్లుగా తాశీల్దారుగారు రైతులకు నోటీసు పంపియున్నారు. రైతులు ఏమకే పట్టాలు యివ్వాలని అప్పీలు చేసుకున్నారు కూడా.

ఈ పరిస్థితులలో సమగ్రమైన విచారణ జరిపి 2½ యకరాలు పట్టా భూమి బంజరుభూమివున్న పేదరైతు శివాయి జమాదార్ల సెవ్వలనీ తొలగించరాదనీ, యిదివరకు జారీచేసిన తొలగింపు ఆర్డర్లు రద్దుచేయాలనీ, రైతులకు పట్టాలు యివ్వాలనీ ప్రభుత్వాన్ని యీ కమిటీ కోరుతున్నది.

బందరు తాలూకాలో 25000 ఎకరాలు దాళ్వాసైరు నాటు వేసియున్నారు. మొదటి పంట చిన్నాపురం గ్రామ రైతులు ఆర్జీల ద్వారా వసూళ్ళు వాయిదా వేయాలని కోరియున్నారు. కాని నిర్బంధంగా వసూళ్ళు జరుగుతూనే వున్నాయి. ముఖ్యంగా మచ్లీశ్వరం ఫిర్కాలో సగంపంట నష్టపడగా అప్పో సప్పో చేసి దాళ్వాపంటకు పెట్టుబడి పెట్టడం జరిగిందికూడా. ఈ పరిస్థితులను గమనించి ప్రభుత్వం మచ్లీశ్వరం ఫిర్కాలో దాళ్వాపంటవరకు ఎరువుల అప్పులు, తక్కావీ అప్పుల వాయిదాలు వసూళ్ళ నిలుపుదల తాలూకా అధికారులు రైతుల పశువులను జప్తుచేయడం, బండిలిదొడ్డికి తోలడం, కుండాపట్టీ బయటచేయడం జరుగుతున్నది. ఈ విషయమై జిల్లా కలెక్టరుగారికి తాలూకా రైతు సంఘం తెరఫున వి. యస్. దాసుగారు పెయిటింగ్ హాల్స్ వీర్వరచాలనీ, కండిష్లను, స్టెరిక్లను ఆయా ప్రాంతాల భూమి తెలిసినవారినే వేయ్యాలనీ, ఒక భూమిప్రాంతంవారిని వేరొక భూమి ప్రాంతానికి బదిలీ చేయడం సాధ్యమైనంత తగ్గించాలని అన్నారు.

తర్వాతే యం. పి. పి. సభ్యుడు శ్రీ శ్రీపతిరావుకదం, అంకుశరావు భూతే, భుజంగరావు మున్నగువారలు ప్రసంగించారు.

బజారుధరలు

విజయవాడ, మార్చి 22

(మధ్యాహ్నం గం. 1 కరకు)

బంగారం ధరలు

మేలిమి పాట్లా	106	0	0
మూసా	105	8	0
నవరసు	68	4	0
కొండి 100 తులములం	185	0	0
1 తులము	1	14	0

ధాన్యం ధరలు

24 నెంబరు	25	0	0
వంకసన్నాలు	23	6	0
12 నెంబరు	22	12	0
అక్కుళ్ళు	23	12	0
దుసుమ	22	10	0
కొణామణి	22	10	0

బియ్యం ధరలు

24 నెంబరు	56	0	0
వంకసన్నాలు	53	0	0
12 నెంబరు	52	0	0
అక్కుళ్ళు	52	0	0
కుసుమ	51	8	0
కొణామణి	51	8	0

అపరాల ధరలు

మినుములు 240కొనలు	56	0	0
కందులు	38	0	0
నల్ల పెసలు (మాగాణి)	38/-	48	0
పచ్చ పెసలు 280 పౌ॥	43	0	0
పచ్చ పెసలు (పెట్టుది)	43	0	0
సెనగలు (డేశవాళీ)	35	8	0
సెనగలు (పంజాబు)	35	0	0
ననియాలు 90 పౌనులు	31/-	32	0
ఉలవలు	31	8	0
ఆముదాలు	26	0	0
పంచదార (ఉయ్యూరు)	88	5	8
బెల్లం మణుగు	3 8 0	4	4 0
మిర్చి ,,	17/-	23	0
నీరుల్లి ,,		1	7 0
వెల్లుల్లి ,,		6	4 0
నువ్వుల నూనె (మణుగు)		20	8 0
కొబ్బరినూనె డబ్బా		26	0 0
పేరు సెనగపప్పు 177పౌ॥	58/-	59	8 0
,, నూనె మణుగు		16	4 0
,, కేక్ 160 పౌ॥		15	0 0
,, పచ్చిపిండి 160 పౌ॥		17	2 0
కొబ్బరి కాయలు 1,000		140	0 0
పనుపు ప్రుట్టి		220	0 0
సంచులు 100		103	8 0
,, ఫార్వర్డ్		98	0 0

రేడియో

మార్చి 24 శని॥

విజయవాడ: (357.1 మీటర్లలో) ఉదయం:

6-50 స్వాగతము;
6-55 ప్రసారనిశేషాలు;
7-0 (తె. వా.);
7-15 ఉదయగానం;
8-0 (ఆం. వా.);
1-0 మద్రాసు వలె;
1-30 గీతావళి;
1-40 హిందీలో వార్తలు
1-50 (తె. వా.);
4-0 వనితావాణి;
5-30 సంకీర్తనం;
6-0 ఉభయ కుశలోపరి;
6-15

దేశరక్షణ సమస్యపై లోక్‌సభలో ప్రధాని ప్రసంగం

[1 వ పేజీ తరువాయి]

కాష్మీర్‌లో పున్నర్నిర్మాణంగాని, శరణార్థుల సమస్యగాని చర్చించేటప్పుడు మనం ఎలాంటి ప్రపంచంలో జీవిస్తున్నామో మనసులో ఉంచుకోవడం మంచిదనీ, ఇది చాల ప్రమాదభరితమైన ప్రపంచమనీ నెహ్రూ హెచ్చరించారు.

అతి వేగంగా సాంకేతికాభివృద్ధి సాగిపోతూన్న ఈ రోజుల్లో ఆయుధాల విషయంలో బహు కొద్దిదేశాలు మినహా, భారతదేశము మొదలైనదేశాలన్నీ వెనకబడిపోయి ఉన్నాయన్నాము.

"దేశరక్షణ బలాలు, పారిశ్రామిక సాంకేతిక స్థితిగతులు, ఆర్థికవ్యవస్థ, ప్రజల ఆత్మబలమూ—ఇవన్నీ కలిసినవే దేశరక్షణశక్తి" అనిసెహ్రూ అన్నారు.

సాంకేతికంగా స్వయం పోషకం కావాలి

"మనం ఒక యాత్రానో్న, విమానాన్నో తెప్పించుకొని, దానిని ఉపయోగించేందుకు కొందరికి తర్ఫీదు ఇవ్వవచ్చు. కాని, అందుకు తగిన సాంకేతిక అభివృద్ధి స్వయంగా మనకు లేనప్పుడు అది పైపై రక్షణ మాత్రమే అవుతుంది. ఆ యంత్రము చెడిపోయి, దానికి కావలసిన విడిభాగాలను ఇతరదేశాలవారు సప్లయిచేయనిరాకరిస్తే, ఆ యంత్రం ఎందుకూ పనికిరాకుండా పోతుంది. అంచేత, స్వతంత్రుల మయినప్పటికీ, నిజానికి పరాధీనులమే అవుతామన్నమాట. ఈనాడు ప్రపంచంలో నిజంగా స్వతంత్రంగాఉన్న రాజ్యాలు బహుకొద్ది. సాంకేతికాభివృద్ధి దృష్ట్యా, ఇతరుల సైనిక శక్తిని ఎదుర్కొనే తమ కార్ఖానాదార్ల తాము నిలకగల దేశాలు చాల తక్కువ.

"అందువల్ల సైన్యమూ, నౌకాబలమూ ఉంటే చాలదు. వాటికి తోడు పారిశ్రామిక, సాంకేతిక అభివృద్ధికూడా ఉండాలి. దీనికి దేశఆర్థిక వ్యవస్థ వెన్నెముకగా ఉండాలి.

భారతదేశపు సాంకేతికస్థితి

"సైనికదృష్ట్యా చూస్తే ఈనాడు ప్రపంచంలో అగ్రస్థానంలో ఉన్నవి రెండే దేశాలు.

"సాంకేతికంగా పారిశ్రామికంగా భారతదేశం వెనకబడి ఉన్నప్పటికీ జపానుని మినహాయిస్తే ఆసియాలోని తక్కిన దేశాలన్నిటికన్నా భారత దేశమే ఎక్కువ అభివృద్ధి పొందింది. ఈ సందర్భంలో సోవియట్ ఆసియా దేశాలను లెక్కలోకి తీసుకోవడం లేదు. చైనా బ్రహ్మాండమైన అభివృద్ధి సాధిస్తూంది. అయినప్పటికీ, ప్రస్తుతానికి అన్ని విషయాల్లో కాకపోయినా కొన్నిటిలో మనమే ముందున్నాము.

"అణుశక్తి విషయంలో భారతదేశం బహుశా అగ్రశ్రేణిలో ఉన్న ఆరు దేశాల్లో ఒకటవుతుంది. ఇవన్నీ కూడా భవిష్యత్సృష్టికి, శక్తికి ప్రాథమిక ప్రాతిపదికలు.

"రక్షణ సమస్యపై కేంద్రీకరించినప్పటికీ, ఈ పంచవర్ష ప్రణాళిక ప్రయోజనం వీటిపైనే పరిమితమని, చివరి సంవత్సరంలో ఒక సభ్యుడు ప్రశ్నించారు. ఆరికాలు ముఖ్యమయిన మాట. ఈనాడు ప్రపంచంలో నిజంగా స్వతంత్రంగాఉన్న రాజ్యాలు బహుకొద్ది. సాంకేతికాభివృద్ధి దృష్ట్యా, ఇతరుల సైనిక శక్తిని ఎదుర్కొనే తమ కార్ఖానాదార్ల తాము నిలకగల దేశాలు చాల తక్కువ.

"అందువల్ల సైన్యమూ, నౌకాబలమూ ఉంటే చాలదు. వాటికి తోడు పారిశ్రామిక, సాంకేతిక అభివృద్ధికూడా ఉండాలి. దీనికి దేశఆర్థిక వ్యవస్థ వెన్నెముకగా ఉండాలి.

భారతదేశపు సాంకేతికస్థితి

"సైనికదృష్ట్యా చూస్తే ఈనాడు ప్రపంచంలో అగ్రస్థానంలో ఉన్నవి రెండే దేశాలు.

"సాంకేతికంగా పారిశ్రామికంగా భారతదేశం వెనకబడి ఉన్నప్పటికీ జపానుని మినహాయిస్తే ఆసియాలోని తక్కిన దేశాలన్నిటికన్నా భారత దేశమే ఎక్కువ అభివృద్ధి పొందింది. ఈ సందర్భంలో సోవియట్ ఆసియా దేశాలను లెక్కలోకి తీసుకోవడం లేదు. చైనా బ్రహ్మాండమైన అభివృద్ధి సాధిస్తూంది. అయినప్పటికీ, ప్రస్తుతానికి అన్ని విషయాల్లో కాకపోయినా కొన్నిటిలో మనమే ముందున్నాము.

"అణుశక్తి విషయంలో భారతదేశం బహుశా అగ్రశ్రేణిలో ఉన్న ఆరు దేశాల్లో ఒకటవుతుంది. ఇవన్నీ కూడా భవిష్యత్సృష్టికి, శక్తికి ప్రాథమిక ప్రాతిపదికలు.

"రక్షణ సమస్యపై కేంద్రీకరించినప్పటికీ, ఈ పంచవర్ష ప్రణాళిక ప్రయోజనం వీటిపైనే పరిమితమని, చివరి సంవత్సరంలో ఒక సభ్యుడు ప్రశ్నించారు. ఆరికాలు ముఖ్యమయిన మాట. ఈ పంచవర్ష ప్రణాళికే దేశరక్షణ ప్రణాళిక" అని నెహ్రూ అన్నప్పుడు సభ్యులు హర్షధ్వానాలు చేశారు.

"రక్షణ అంచే, ఆయుధాలు పట్టుకుని సైనికుబు ఇటూ అటూ కవాతు చేయడంకాదు. రక్షణ శక్తి అంచే, అందుకోసం పారిశ్రామికంగా దేశం సన్నద్ధం కావడం; కావలసిన సరకులను, యంత్రసామగ్రిని స్వయంగా తయారు చేసుకోవడం," అని నెహ్రూ అన్నారు.

ఇతర దేశాలతో స్నేహ సంబంధాలు పెట్టుకోవడమే, దేశ రక్షణ విషయంలో సరియయిన దృక్పథం కాదనీ నెహ్రూ అన్నారు. అందుకు బౌద్ధం గురించి చురుగ్గా మాట్లాడిన సభ్యులను దేశరక్షణకు దోహదం కూర్చడం లేదన్నాము.

"క్షేత్రంపై ఎవరు దాడిచేసినా తిప్పికొట్టడానికి సంసిద్ధులమై ఉండడం ఒక విషయం. తక్షణ నిర్ధారణాలు ఎంత శాంతియుత సైనప్పటికీ, బాహ్యశక్తులు ఏ ప్రభుత్వంకూడా, ప్రమాదకర పరిస్థితిని ఎదుర్కొడానికి సిద్ధంగా లేకుండా ఉండజాలరు. కాని, కర్యాన్వయానికి కాలబద్ధమైన ప్రోగ్రామే, మన్యాగల ఏ దేశానికీ లేదు.

ప్రపంచంలో ఎవరూ దానిని హర్షించరు. అది బలహీనతకేగాని, శక్తికి ప్రతిబింబంకాదు. అందువల్ల అన్ని దేశాలతోనూ స్నేహాన్ని మనం పెంపొందించుకోవాలి. ఏ సమస్యనైనా సరే యుద్ధంతోకాకుండా, ఇతరవిధాల పరిష్కరించుకోగలము అనే మనస్తత్వాన్ని పెంపొందించుకోవాలి. ఈ రోజుల్లో యుద్ధం అనేది సమస్యే ఉండకూడదు.

"ఆర్థికాభివృద్ధి దృష్ట్యా, రక్షణ దృష్ట్యాకూడా దేశంలో పరిశ్రమలను-అంసులోనూ యంత్రాలను ఉత్పత్తి చేసే భారీ పరిశ్రమలను పెంపొందించడమే మన తక్షణ కర్తవ్యం. అయితే, దానికి ఎంత పట్టుదలతో, ఎంత తీవ్రంగా కృషిచేసినా అందుకు కాలం పడుతుంది. ఇంతకముందే ఈ దృక్పథంతో ఆలోచించడం ప్రారంభించి ఉండవలసింది అనే విమర్శ సమర్థనీయమే కావచ్చు. కాని, ఇదిగో ఇక్కడున్నాం. ఈ దృక్పథంతో ఇప్పుడు ఆలోచిస్తున్నాం. భారీపరిశ్రమలన్నీ, ఇనుము ఉక్కు-ఫ్యాక్టరీలనూ, యంత్రపరిశ్రమలనూ నిర్మించాలనీ, నూనెను ఉత్పత్తి చేయాలనీ అనుకుంటున్నాం. ఇది ఆర్థికంగానే కాకుండా, రక్షణ దృష్ట్యా కూడా శ్రేయస్కరం. ఇదే సరియయిన మార్గం.

"అయితే ఈ పారిశ్రామిక కార్యక్రమానికంతా కొంతకాలంపడుతుంది. ఈ కాలంలో రెండు విషయాలను దృష్టిలో పెట్టుకోవాలి. పరిశ్రమల నిర్మాణాన్ని త్వరితం చేయడమూ—అందు కావలసిన భారాన్ని ప్రజలు మోయడమూ ఒక అంశం. రెండవది - వీనికంతటికి బహుశా ఒక పదేళ్ళు పడుతుందనుకోండి, ఈ పదేళ్లలో ఏదైనా జరిగితేఎవరైనా వచ్చి కాళ్ళు విరగ్గొడితే మేము సిద్ధంగా లేకుంటే శత్రువు ఊరుకోడుకదా. తక్షణప్రమాదమూ, భవిష్యత్తులో నుస్థిర భద్రతా ఈ రెండింటికి సమన్వయం కుదర్చడం ప్రతిదేశానికీ ఒకసమస్యే.

"తక్షణ ప్రమాదంమీద మాత్రమే దృష్టిని కేంద్రీకరిస్తే, భవిష్యత్తుకు కావలసిన బలాన్ని పెంపొందించుకోవడము దెబ్బతింటుంది. కక్షిసంపదలన్నింటినీ, సత్ఫలదాయకమైన మార్గాల్లో, దేశంయొక్క నిజమైన బలాన్ని పెంపొందించే మార్గంలో కాకుండా, తాత్కాలిక బలాన్ని, అందులోనూ ఇతరదేశాలనుండి ఎరువు తెచ్చుకునేబలాన్ని సేకరించుకోడానికి వినియోగించడం జరుగుతుంది. ఆ ఎరువు తెచ్చుకొన్న దానిలో ఏదయినా లోపంవస్తే పూర్తిగా నిస్సహాయులం అవుతాము. ఇవీ అసలు చిక్కు.

భవిష్యత్తును బలిపెట్టలేము

"ఇటీవలి ఘటనలతో మనకు ఈ చిక్కు పెరిగింది. అందులోనూ మన పొరుగు దేశానికి ఒక పెద్దదేశం అధికంగా సైనికసహాయం అందజేయడంతో ఈచిక్కు మరీఎక్కువయింది.

"యుద్ధం వస్తుందని నేను కోవడం లేదు. అసలు యుద్ధం ఎప్పటి కైనా వస్తుందా అనేది అనుమానం. అయినా, అత్యవసర పరిస్థితులు ఏర్పడ కలవనేది విస్మరించరాదు.

"మనం చాల పెద్ద చిక్కులో పడ్డాం. ఈ విషయం దాపరికం లేకుండా సభముందుంచ దలచాను. ఈనాటి పరిస్థితిని ప్రధానంగా దృష్టిలో పెట్టుకొని, విదేశాలనుండి కావలసినవన్నీ పెద్ద ఆయుధాలను కొనుక్కోవటల్లయితే,మనంతల పెట్టిన ఆర్థికాభివృద్ధి కుంటుపడుతుంది. ఇది మనకు చాల గడ్డుసమస్య. పంచవర్ష ప్రణాళిక సంగతి అటుంచి, ఈ విషయాను చూడండి అని అనడం కొందరు సభ్యులకు చాల తేలికే కావచ్చు. కాని, నేటి మన భయాందోళనలకు భవిష్యత్తును బలిపెట్టలేము. ఆదే సమయంలో నేటి పరిస్థితులకు కూడా సిద్ధం కావాలి. ఇదీ సమస్య.

"ఈ విషయాన్ని ఊకెకే కంగారు పడిపోతున్నామని సభవారు భావించరాదు. మేముప్రమత్తులముగా లేము. దేశంలోని ఐకమత్యాన్నీ, చిన్న చిన్న విషయాల్లో భేదాభిప్రాయాలేలాఉన్నా, ఈ ప్రధానమైన విషయాల్లో భేదాభిప్రాయాలు ఉండవు. అందరమూ కలసికట్టుగా వ్యవహరిస్తామనే విశ్వాసమే లేకపోతే, చాల పఱాందోళనజేవారమే."

18 కోట్ల 42 లక్షలకు సప్లిమెంటరీ పద్దు

ముఖ్యమంత్రిచే ప్రతిపాదన

కర్నూలు, మార్చి 20

ముఖ్యమంత్రి శ్రీ గోపాలరెడ్డి గారు 18 కోట్ల 42 లక్షల మేరకు నేడు శాసనసభలో సప్లిమెంటరీ పద్దును ప్రతిపాదించారు. ఈ పద్దు క్రింద 29 విభాగాలున్నాయని అన్నారు.

రెవెన్యూ ఖాతాకు సంబంధించిన ఈ అన్నిపద్దులు కలిసి ఆమోదించబడినది 217.5 లక్షలు, 'ఛార్జ్డు' క్రింద 62.92 లక్షలు, పెట్టుబడులు రుణాలపద్దుక్రింద ఆమోదింపబడింది 607.78లక్షలు, ఛార్జ్డుక్రింద954.02 లక్షలు ఉన్నట్లు తెలిపారు.

మొదటి సప్లిమెంటరీ పద్దులు 1955 అక్టోబరులో ప్రతిపాదించారనీ, అప్పుడు ప్రవేశపెట్టినవి కేవలం కొన్ని స్కీములకు మాత్రమేనని అన్నారు.

త్రివేండ్రం మేయరుగా ప్రజాసోషలిస్టు ఎన్నిక

త్రివేండ్రం, మార్చి 20

ప్రజాసోషలిస్టు పార్టీ సభ్యుడు శ్రీ శ్రీధర్ త్రివేండ్రం కార్పొరేషన్ మేయరుగా ఎన్నుకోబడ్డాడు.

కొత్తగా ఎన్నుకోబడిన త్రివేండ్రం కార్పొరేషన్‌లో పెద్ద పార్టీ ప్రజా సోషలిస్టు పార్టీయే. కార్పొరేషన్‌లోవున్న 40 మంది సభ్యులకూ వివిధ పార్టీల బలాబలాలు ఈ క్రిందివిధంగా వున్నాయి: ప్రజాసోషలిస్టుపార్టీ 16, కాంగ్రెసు 6, కమ్యూనిస్టు 6, రివల్యూషనరీ సోషలిస్టుపార్టీ 4, స్వతంత్రులు 8.

ఇంతకుముందు మేయర్‌గా వున్న శ్రీ ఆర్. పరమేశ్వరన్‌పిళ్ళై (కాంగ్రెసు) కార్పొరేషన్ ఎన్నికల్లో ఓడిపోయారు.

గ్రామీణ రహదారీ సౌకర్యాలలోటు

శాసనసభలో చిమర్శి

కర్నూలు, మార్చి 21

గ్రామీణ ప్రాంతాలలో రోడ్ల సౌకర్యాలను అభివృద్ధి చేయడంలో ప్రభుత్వం విఫలమైందని పలువురు సభ్యులు నేడు సివిల్ సప్లయ్స్, పోలీసు బడుల వ్యయంపద్దు శాసనసభ చర్చలో చిమర్శించారు.

చర్చకు శ్రీ సంజీవరెడ్డిగారు సమాధానం చెబుతూ మేస్త్రీలు ఎంతమంది ఉన్నారు ఎంతమందిని ఖాయం చేయాలి? అదే విధంగా గ్యాంగుమేస్త్రీలు ఉద్యోగాల గురించి వచ్చే సంవత్సరం ఆలోచిస్తామన్నారు.

విశాలాంధ్ర ఏర్పడితే ఎక్కువ వంతెనలు నిర్మించవలసిన అవసరంఏర్పడుతుందన్నారు. గుంటూరునుండి హైదరాబాదుకు రోడ్‌వేసే సూచన ఉందన్నారు.

ఎట్టిమేట్ల విషయంలో దుబారా జరుగుతున్నమాట వాస్తవమేనని, ఇప్పుడు చాలవరకు తగ్గించగల్గామని అన్నారు. కినస్ట్రక్షన్ కార్పొరేషన్ నెలకొల్పి దుబారాను తగ్గించాలని కొందరు సూచించారు. ఈ సూచనను నేను అంగీకరించను. దీనివలన ప్రభుత్వ కంట్రోలు ఏమీ ఉండదన్నారు.

ప్రస్తుతం ఆంధ్రకు ఇద్దరుసూపరింటెండింగ్ ఇంజనీర్లున్నారు. ఇద్దరు కూడ అవసరమే.

లోకల్ బోర్డుల ఆధీనంలోని రోడ్లు ఆధ్వాన్నంగా ఉన్నాయని పలువురు అన్నారు. కేంద్రం సహాయం యిస్తే తప్ప వీటిని బాగుచేయడం కష్టం.

నందిగామరోడ్డు, వీలాయ - శ్రీకాకుళంరోడ్డు, అమరావతి - సత్తెనపల్లి రోడ్డు వేసే విషయంకూడా ప్రభుత్వ ఆలోచనలో ఉంది.

జిల్లా బోర్డు రోడ్లకు ప్రతి గ్రామాన్ని కలుపుతూ రోడ్లు వేయాలంటే మొత్తం 60 కోట్లు ఖర్చు అవుతుంది. అందుకు డబ్బులేదు. వీం చేయాలి? అని శ్రీసంజీవరెడ్డిఅన్నారు.

పాకిస్తాన్ రిపబ్లిక్ ఉత్సవాలకు శ్రీ ఖన్నా

న్యూఢిల్లీ, మార్చి 21

పాకిస్తాన్ రిపబ్లిక్ ఆవతరోత్సవాలలో భారత ప్రభుత్వం తరపున పాల్గొనడానికి కేంద్ర పునరావాస మంత్రి శ్రీమెహర్ చంద్‌ఖన్నా నేటి ఉదయం విమానంలో ఇక్కడినుంచి కరాచీకి బయలుదేరారు.

హుస్సేనివాలావద్ద భారత-పాక్ ఘర్షణ

22 మంది పాక్ సైనికులు మరణించినట్లు వార్త

అస్పుత్సర్, మార్చి 21

మార్చి 18, 19 తేదీలలో హుస్సేనివాలావద్ద భారతి - పాకిస్తాన్ సైనికుల మధ్య జరిగిన ఘర్షణలలో 22 మంది పాక్ సైనికులు మరణించారనీ, 28 మంది గాయపడ్డారనీ నేడిక్కడు నమ్మకమైన వార్తలద్వారా తెలియవస్తున్నది.

భారత దేశంనైపున్న నలుగురు చని పోయారు. మరొక 14 మంది గాయపడ్డారు.

హుస్సేనివాలావద్ద కొంత భారత భూభాగం ఇప్పటికీ పాకిస్తాన్ ఆక్రమణక్రింద వున్నదని తెలియవస్తోంది.

కేంద్రసూనెవిత్తుల సంఘంలో సభ్యుని నియామకం

మద్రాసు, మార్చి 21

విజయవాడ సూనెవిత్తుల సంఘం అధ్యక్షుడు శ్రీ కె. ఎల్. నరసింహారావుగారిని జేపు ఏప్రిల్ 1 వ తేదీనుంచీ మూడు సంవత్సరాల వరకు కేంద్ర సూనెవిత్తుల సంఘంలో సభ్యులుగా భారత ప్రభుత్వం నియమించింది.

400 మంది బంజరు సాగుదార్ల బేదఖర్చకు లటవీశాఖ ఆజ్ఞ

ఉత్తర్వులు ఉపసంహరించు-కోవాల్సిందిగా అదిలాబాదుజిల్లా ప్రజాసంస్థల విజ్ఞప్తి

హైదరాబాదు, మార్చి 20

సిర్పూరుతాలూకాలో ఇటీవల అటవీశాఖ 4 వేల ఎకరాల భూమిని కొత్తగా రిజర్వ్ ఫారెస్టులో చేర్చటం మూలాన 22 గ్రామాల్లోని ప్రజలు ఎలాంటి యాతనలు పడ్తున్నారో వివరించే మెమొరాండం ఒకటి అటవీశాఖ ప్రధానాధికారికి (చీఫ్ కన్సర్వేటర్ ఆఫ్ ఫారెస్ట్స్) సమర్పించబడింది.

మెమొరాండాన్ని సమర్పించిన వారిలో జిల్లా రైతుసంఘ అధ్యక్షులు జిల్లా కమ్యూనిస్టు కమిటీ కార్యదర్శి గారలున్నారు.

మెమొరాండం వివరాలు :

సిర్పూరు తాలూకాలో పోరం బోకు, తదితర ప్రభుత్వభూములు కలిపి 4వేలఎకరాలు రిజర్వ్‌ఫారెస్టులో చేరుస్తూ అటవీశాఖ ఈ భూములను సాగుచేస్తున్న 400మంది సాగుదార్లను బేదఖలు కావలసిందిగా ఉత్తర్వులు పంపింది. సాగుదార్లు మొత్తం 22 గ్రామాలకు చెందినవారు.

సాగుదార్లు దాదాపు 8-10 సంవత్సరాలక్రితంనుంచి నిరుపయోగంగా నున్న ప్రభుత్వ భూములను సాగులోకి తీసుకొచ్చారు. ప్రభుత్వానికి శిస్తు - దస్తులు చెల్లిస్తున్నారు.

చందారం, కాచేపల్లి గ్రామ రైతులకు 'స్పెషల్ లావుసీయాల్స్' క్రింద జిల్లాకలక్టరు పట్టాలుకూడా మంజూరు చేశారు. కాని అటవీశాఖ ఆర్డరుపడటం మూలాన అవి వాయిదాపేయబడ్డాయి. సాగుదార్లలోంచి అత్యధిక సంఖ్యాకులు వెనుకపడిన తరగతులకు, వెనుకబడిన కులాలకు చెందినవారే. వీరిలో ఎవరికీ ఈ భూములు మినహా మరే ఇతర భూములు ఆధారంలేదు. అంతేగాక చాలాకాలంనుంచి పీటిని సాగుచేస్తుండటం మూలాన ఈ భూముల్లో తుప్పలుకూడా లేవు. వీటన్నిటి దృష్ట్యా ముఖ్యంగా వెనకబడిన జాతులవారిని ఇంత పెద్ద ఎత్తున భూములనుంచి బేదఖలు చేయటానికి కల కారణాలేమిటో బోధపడదు.

వీటన్నిటిని సానుభూతితో పరిశీలించి బేదఖళ్ళీకు ఇచ్చిన ఉత్తర్వులను ఉపసంహరించుకోవాలని ప్రతినిధివర్గ సభ్యులు కోరారు. బేదఖళ్ళు ఉత్తర్వుల ఉపసంహరణ జరిగి నప్పుడు పట్టా హక్కుల సంక్రమణకు మార్గం సుగమం కాగలదనికూడ మెమొరాండంలో సూచించబడింది.

క్రింద 22 గ్రామాల ప్రజలు ఈ భూములను సాగుచేస్తున్నారు.

టాండెజాట్టి, లోనెవెల్లి, భూరేపల్లి, కోర్సాని, ఖేత్ని, కంజవెల్లి, గంగాపూర్, అస్నాడ, నాగేపల్లి, బాబాపూర్, చింతలమన్నేపల్లి, కాచేపల్లి, కుర్డా, మార్లేడి, పోడెపల్లి, మూజంపల్లి, రుద్రాపూర్, కజ్జెల్లి, చందారం, దాచేపల్లి, ఊట్‌సురంగపల్లి, కొండేపల్లి.

కొత్తగూడెం భూస్వామి దురంతాలు

హైదరాబాదు హోంశాఖమంత్రికి విజ్ఞప్తి

హైదరాబాదు, మార్చి 20

ఖల్లంకొండజిల్లా నూర్యాపేట తాలూకా కొత్తగూడెం భూస్వామి జీతారాంరావు ఇటీవల రైతుసంఘ కార్యకర్తల పంటలను నాశనం చేయించేందుకు జరుపుతున్న గూండా చర్యలను వివరిస్తూ శాసనసభ్యులు శ్రీ ధర్మభిక్షం, ఉప్పల మల్లయ్య గార్లు హైదరాబాదు హోంమంత్రికి ఒక మెమొరాండాన్ని సమర్పించారు.

మెమొరాండంలోని ముఖ్యాంశాలు :

రావిపాడు గ్రామ రైతుసంఘ కార్యకర్తలు కాకి వెంకటరెడ్డి, కాకి లక్ష్మారెడ్డి, కోట చినసత్యనారాయణ రెడ్డిగార్ల తాబిపంటను పాడుచేయించేందుకు సైతం భూస్వామి తనరౌడీలను ఈనెల 12వ తేదీన పంపాడు. రౌడీల మోటసాహసానంతా ఎత్తుకెళ్ళారు. తత్ఫలితంగా వీరు అందక తాబిదార్యం వదిపంట పాడైపోయింది.

ఫిబ్రవరినెల ఆఖరువారంలో భూస్వామి రౌడీలు మీనయ్య అనే రజకుని బజారులోకి ఈడ్చి తీవ్రంగా కొట్టారు. ఆదేరోజు రాత్రి 10 సుంది రౌడీలు బొబ్బల గోపయ్య అనే రైతు ఇంటిపైకి, మరో వర్గంగి స్త్రీ ఇంటిపైకి పురుషులులేని సమయంజూచి దాడిచేశారు. స్త్రీలను విపరీతంగా కొట్టారు. గోపయ్యగారికోసం రౌడీలు రెండుగంటలపాటు రాత్రి బయట్నుంచి గాలించారు. భూస్వామి రౌడీలు ప్రతిరోజు వీరులవెంట లాఠీలతో ప్రదర్శనం చేయటం, ప్రజలను భయభ్రాంతులకు గురిచేయడం నిత్యకృత్యమైంది.

ఇంతటి భీభత్సం జరుగుతున్నా భూస్వామి జరిపే అక్రమ దోపిళ్ళను రైతులు రైతుసంఘ కార్యకర్తల సహకారంతో ప్రతిఘటిస్తూనే ఉన్నారు. పోలీసులుకూడా భూస్వామితో మిలాఖతు అయిన ఫలితంగా భూస్వామి కౌరవుల దురంతాలను గురించి ఎన్నిమార్లు ఫిర్యాదుచేసినా పట్టించుకొన్నది పాపాన పోలేదు.

వీటన్నిటిని సమగ్రంగా విచారించి పైభూస్వామిపై అవసరమైన చర్య తీసుకొని గ్రామంలో ప్రశాంత వాతావరణం నెలకొనేటట్లు చూడాలి.

లండన్, మార్చి 21

నిరాయుధీకరణ విషయమై వి. రా. స. ఉపసంఘ సమావేశం ఈవేళ రాత్రి తిరిగి ప్రారంభమయింది.

ఈ సమస్య విషయమై లేబర్ తాము ఏకాభిప్రాయానికి రాడానికి పశ్చిమరాజ్యాల ప్రతినిధులు నలుగురూ సమావేశం ప్రారంభం కావడానికి కొంచెంముందు ప్రత్యేకంగా ఒకసారి చర్చలు జరుపుకున్నారు.

పశువైద్యంలో ట్రెయినింగు

మా కళాశాలలో తే 10-4-56 నుంచి ప్రాథమిక పశువైద్యం ట్రెయినింగు ప్రారంభించబడును. దరఖాస్తులు పంపువారికి వివరములు :

పశువైద్య కళాశాల,
మూకీసుపేట - తెనాలి.

ప్రభాత్ స్టవ్‌లు

వివిధ రకములు, సైజులలో దొరకును. పత్తిరహిత ప్రెషర్ బర్నర్లుగలిగి పొగగుగా రూపొందించబడినవి, భద్రతకు పూర్తిగా గ్యారంటీ చేయబడినవి.



ప్రభాత్ బ్లో లేంపులు

పాంకేతిక నిపుణులకొరకు ప్రవీణులైన పాంకేతిక నిపుణులచే రూపొందించబడినవి, సామాన్యమైన సమర్థరగల, మన్నికైన నిర్మాణం. పూర్తిగా గ్యారంటీ చేయబడినవి.

★ కాన్పూరు టి. డి. ఇ. ఎస్. చేత ఆమోదించబడినవి.

అది మిక్సీలో సుంభము—నా ప్రతికరమైన ప్యాంక్రియాటిక్ హైస్పీడ్, పూర్తిగా ఫైన్ గ్రేన్ గల మజీయ సమ్మేదగని విస్తీర్ణమైన ఎక్స్‌పోజర్ ల్యాటీట్యూడ్ గల ఆగ్‌ఫా ఐసోపాన్ F ఫిల్మును ఉపయోగింపబడినది.

ఆగ్‌ఫా ఐసోపాన్ ISS (21/10 Din-33°) మజీయ ఆగ్‌ఫా ఐసోపాన్—అల్ట్రా (23/10 Din-35°) ఫిల్మ్‌లు కూడా దొరకును.

ఆగ్‌ఫా ఇండియా లిమిటెడ్
బొంబాయిన్యూఢిల్లికలకత్తామద్రాసు

AGFA-56-2 TEL

ప్రభాత్ ప్రొడక్ట్స్ కో.,
నోబుల్ చాంబర్స్,
పార్సీ బజార్ స్ట్రీట్,
బొంబాయి 1.

ఇట్టి సుందరమైనఫోటో మీరుఎట్లు తీయగలగితిరి?

కేరళలో ప్రభుత్వ నిర్మాణానికి శ్రీ ధానుపిళ్లైను ఆహ్వానించడంలో జాప్యం

రాజప్రముఖుని వైఖరికి వామపక్షాలవారి తీవ్ర నిరసన

తిరువేండ్రం, మార్చి 21

త్వరితగతిమ్మీద ప్రభుత్వ స్థాపనకోసం ప్రజాసోషలిస్టు నాయకుడు శ్రీ ధానుపిళ్లైను ఆహ్వానించడంలో రాజప్రముఖ్ జాప్యం చేస్తున్నందుకు ప్రతిపక్షాల వారంతా నేడు తమ నిరసన తెలియజేశారు.

తిరువాన్కూరు, కొచ్చిన్ రాష్ట్ర కమ్యూనిస్టుకమిటీ ఈ విషయమై నేటి రాత్రి ఒక ప్రకటనచేసింది.

ఆ ప్రకటనలో ఇలా వుంది :

తన ఓటు మిని తనే అంగీకరిస్తూ రాజీనామాను ఇచ్చిన ముఖ్యమంత్రిని పిలిచి ప్రభుత్వాన్ని ఏర్పరచవలసిందిగా కోరేహక్కు రాజప్రముఖునికి ఎక్కడనుంచి వచ్చిందో తెలుసుకొనగోరుతున్నాం. శాసనసభలోని మెజారిటీ సభ్యుల సహకారం తనకున్నదని హామీ ఇచ్చిన శ్రీ పట్టం తానుపిళ్లైను ఇంతవరకూ మంత్రివర్గ నిర్మాణానికి ఆహ్వానించక పోవడానికి కల కారణాన్ని కూడ తెలుసుకొనగోరుతున్నాం.

రాజప్రముఖుడూ కాంగ్రెసుపార్టీ వారూ అనుసరిస్తున్న ఈ ఎత్తుగడలను తీవ్రంగా నిరసిస్తున్నాం. కేంద్రంలో కాంగ్రెసు ప్రభుత్వమూ ఇక్కడ రాష్ట్ర కాంగ్రెసుపార్టీ రాజప్రముఖుని ఒకకొరమట్టుగాచేసుకొని కుట్ర చేస్తున్నాయి. ఈ కుట్రను వెంటనే ఆపాలని కోరుతున్నాం. ఈ విషయంలో ఎలుగెత్తిచాటిందిగా ప్రజానీకానికి విజ్ఞప్తి చేస్తున్నాం.

రివల్యూషనరీ సోషలిస్టుపార్టీ ప్రకటన

రివల్యూషనరీ సోషలిస్టు పార్టీ కేరళకమిటీ కార్యదర్శి ఇంకా ఒక ప్రకటన చేశారు.

శ్రీ పట్టంతానుపిళ్లైకు మెజారిటీ వున్నప్పటికీ, మంత్రివర్గ నిర్మాణానికి ఆయనను రాజప్రముఖ్ ఆహ్వానించకుండా జాప్యం చేస్తుండడాన్ని ఖండిస్తున్నాం.

ఆది కాంగ్రెసుపార్టీ వారు రాజకీయలంచాలను ఇవ్వడానికి కావలసిన వ్యవధిని సమకూర్చిపెట్టడం.

కాంగ్రెసువారు రాష్ట్రపతి పాలనను కోరాలని మాస్తున్నారు. కాని దాన్ని మా శాయశక్తులా ప్రతిఘటిస్తాం. రాజ్యాంగానికి ప్రజాతంత్రానికి విరుద్ధమైన ఈ వైఖరిని విడనాడి మంత్రివర్గ నిర్మాణానికి శ్రీ పట్టంతానుపిళ్లైను ఆహ్వానించవలసిందనీ శాసనసభ సెషన్‌కూర్చొనే అవకాశం ఆయనకు ఇవ్వవలసిందనీ రాజప్రముఖునికి విజ్ఞప్తి చేస్తున్నాం.

శ్రీ ధానుపిళ్లై వ్యాఖ్య

ప్రజాసోషలిస్టు నాయకుడు శ్రీ పట్టం తానుపిళ్లై ఇలా వ్యాఖ్యానించారు:

శాసనసభలో తనకు మెజారిటీ లేదనే ప్రధాన కారణంతోనే ముఖ్యమంత్రి రాజీనామా చేసినప్పుడు తిరిగి ఆయననే మంత్రివర్గాన్ని నిర్మించవలసిందని రాజప్రముఖ్ ఎలా కోరారో నాకర్థం కావడంలేదు. రాజప్రముఖ్ ఈ విషయంలో దారుణమైన తప్పు ఏదో చేసి వుండాలి. లేదా శ్రీ గోవింద మీనన్ అధ్యక్షతలో ప్రజలను మధ్యవర్తిత్వానికై ప్రయత్నిస్తూ వుండివుండాలి. ఏమైనప్పటికీ అది శోచనీయమే.

ప్రజాసోషలిస్టు మంత్రివర్గానికి తమ సహకారం వుండబోదని రివల్యూషనరీ సోషలిస్టు పార్టీ సభ్యుడు శ్రీ చెంగరప్పిళ్లి నారాయణన్ పోట్టి రాజప్రముఖునికి ఒక లేఖ రాసినట్లు చెప్తున్నారు. ఈ లేఖ శ్రీ పనంపిళ్లి గోవింద మీనన్‌కు వచ్చిందని ఆయన దాన్ని రాజప్రముఖునికి పంపించారనీ అంటున్నారు. అసలు శ్రీ గోవిందమీనన్‌కి నిజమైన లేఖ ఒకటి వచ్చిందని నే ననుకొనను. ఆ లేఖ రావడమే నిజమైతే అని ఎట్టి పరిస్థితుల్లో వచ్చిందో శ్రీ గోవింద మీనన్ వివరించవలసి వుంటుంది. అని శ్రీ పిళ్లై అన్నారు.

ఇదిలా వుండగా కాంగ్రెసు శాసనసభా పక్షంవారు నేటిరాత్రి సమావేశమయ్యారు. కాని కాంగ్రెసు మంత్రివర్గాన్ని స్థాపించడమా మానడమా అన్న విషయంలో ఎట్టి నిర్ణయానికీ రాలేకపోయారు. పీరు తిరిగి శుక్రవారంనాడు సమావేశ మాతున్నారు.

ప్రజాసోషలిస్టు మంత్రివర్గానికి తమ సహకారం వుండబోదని కేరళ రివల్యూషనరీ సోషలిస్టు పార్టీ సభ్యుడు శ్రీ చెంగరప్పిళ్లి నారాయణన్ పోట్టి రాజప్రముఖునికి ఒక లేఖ రాసినట్లు చెప్తున్నారు. ఈ లేఖ శ్రీ పనంపిళ్లి గోవింద మీనన్‌కు వచ్చిందని ఆయన దాన్ని రాజప్రముఖునికి పంపించారనీ అంటున్నారు. అసలు శ్రీ గోవిందమీనన్‌కి నిజమైన లేఖ ఒకటి వచ్చిందని నే ననుకొనను. ఆ లేఖ రావడమే నిజమైతే అని ఎట్టి పరిస్థితుల్లో వచ్చిందో శ్రీ గోవింద మీనన్ వివరించవలసి వుంటుంది. అని శ్రీ పిళ్ల